RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440



తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 71 పేజీలు: 08 మంగళవారం 26 ఆగస్ట్ 2025




# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

ప్రజా గొంతుక డెస్క్ ఏపీలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. విజయవాడ వరలక్ష్మీనగర్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.చౌకబియ్యం దుర్వినియోగం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. "సాంకేతికత వినియోగంతో స్మార్ట్ రేషన్‌కార్డులు తయారు చేశాం. వీటిలో క్యూఆర్ కోడ్ పొందుపరిచాం. రేషన్ తీసుకోగానే కేంద్ర, జిల్లా కార్యాలయాలకు సమాచారం అందుతుంది. 9 జిల్లాల్లో ఇవాళ ఇంటింటికీ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. 1.46 కోట్ల కుటుంబాలకు సెప్టెంబర్ 15 కల్లా కార్డులు అందిస్తాం.కొత్తవారికి, చిరునామా మార్చిన వారికి కూడా పంపిణీ చేస్తాం అన్నారు.



# డ్రీమ్ 11తో బంధం ముగిసింది

ప్రజా గొంతుక డెస్క్ క్రికెట్ జట్టుకు జెర్సీ స్పాన్సర్గా ఉన్న ఫ్యాంటసీ గేమ్ ప్లాట్ ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ ఒప్పందం రద్దు చేసుకుంది.

# కోదండరాంకు మళ్లీ ఎమ్మెల్సీ పదవి ఇస్తాం



ప్రజా గొంతుక డెస్క్ ప్రొఫెసర్ కోదండరాంకోదండరాం కు ఎమ్మెల్సీ ఇస్తే కొందరు సుప్రీంకోర్టు కు వెళ్లి పదవి తొలగించారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు.



# ఉస్మానియా వర్సిటీని అభివృద్ధి చేస్తా

ప్రజా గొంతుక డెస్క్ ఉస్మానియా వర్సిటీ అనే పదం తెలంగాణకు ప్రత్యామ్నాయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ రెండు అవిభక్త కవలలు లాంటివన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారుపీవీ నరసింహారావు, చెన్నారెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉస్మానియా వర్సిటీ నుంచి వచ్చిన వారే. తెలంగాణలో ఏదైనా సమస్య వచ్చినా, ఉద్యమానికి పురిటిగడ్డ ఉస్మానియా వర్సిటీయే. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పింది ఉస్మానియానే. యాదయ్య.. తెలంగాణ కోసం అమరులయ్యారు. ఈ వర్సిటీ ఐపీఎస్, ఐఏఎస్‌లను అందించింది. ఈ వర్సిటీకి గొప్ప చరిత్ర ఉంది. వందేళ్లలో ఓయూకు వీసీగా దళితుడిని నియమించింది కాంగ్రెస్ ప్రభుత్వమే. సుప్రీంకోర్టుకు వెళ్లి కోదండరామ్ ఎమ్మెల్సీ ఎన్నికను అడ్డుకున్నారు. మరో 15 రోజుల్లో ఆయన ఎమ్మెల్సీ అవుతారు. గత పాలకులు కుట్రపూరితంగా ఓయూను నిర్వీర్యం చేయాలని చూశారు.

# అనుమతి లేకపోతే కేబుల్ వైర్లు తొలగించొచ్చు

ప్రజా గొంతుక డెస్క్ జీహెచ్ఎంసీ వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో ఎయిర్‌టెల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది.అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని సంస్థ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టీజీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది కోరారు. వాదనలు విన్న ధర్మాసనం అనుమతిలేని కేబుళ్లను తొలగించొచ్చని ఆదేశించింది.



# సత్యాగ్రహ దీక్షకు సంపూర్ణ మద్దతు..



ప్రజా గొంతుక డెస్క్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్యచేపట్టిన సత్యాగ్రహ దీక్షకు తెలంగాణ జాగృతి పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం అని ఎమ్మెల్సీ కవితప్రకటించారు.విడుదల చేశారు. 'బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ప్రభుత్వ పెద్దల చర్యలను బట్టి స్పష్టమవుతున్నది. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేయడం మినహా 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం రాజ్యాంగబద్ధంగా, రాజకీయంగా ఉన్న ఏ ఒక అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోలేదు. ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లలేదు..అసలు ప్రధాని అపాయింట్మెంట్ కూడా కోరలేదు.. గవర్నర్‌ను కలిసి ఆర్డినెన్స్ జారీ చేయాలని విజ్ఞప్తి చేయలేదు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులను కోల్డ్ స్టోరేజీలో పెడితే న్యాయపోరాటం చేయలేదు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు ఈ ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు' అని ప్రకటనలో కవిత పేర్కొన్నారు.



# ఒకరు బడే భాయ్, మరొకరు ఛోటే భాయ్

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను కాదని.. బీజేపీ, కాంగ్రెస్‌లకు తెలంగాణ ప్రజలు చెరో ఎనిమిది మంది ఎంపీలను ఇచ్చారు. ఇన్ని నెలలుగా 16 మంది ఎంపీలు రాష్ట్రానికి తీసుకొచ్చింది ఏమీ లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డికి బీజేపీ రక్షణ కవచంగా పనిచేస్తున్నదని అన్నారు. రేవంత్ ప్రతీ తప్పును బీజేపీ ఎంపీలు కాపాడుతున్నారని చెప్పారు. కేంద్రంలో రేవంత్ రెడ్డి బావమరిదిని బీజేపీ కాపాడితే.. తెలంగాణలో బీజేపీ ఎంపీకి రేవంత్ భారీ రోడ్డు కాంట్రాక్టు ఇచ్చాడని ఆరోపించారు. మోడీ, రేవంత్ ఇద్దరూ ఒక్కటే అని.. ఒకరు బడే భాయ్, మరొకరు ఛోటే భాయ్ అని విమర్శించారు. మధ్యలో రాహుల్ గాంధీఆటలో అరటిపండు అయ్యాడని అన్నారు. భవిష్యత్‌లో రాహుల్‌కు రేవంత్ నుంచి ముప్పు ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వారి మీదకు మోడీ ఈడీని పంపితే.. రేవంత్ సీబీఐని పంపుతున్నాడని అన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం 26 ఆగస్ట్ 2025



## ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కరాటే టాలెంట్ లో సత్తా చాటిన రామకృష్ణాపూర్ ప్లేయర్స్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల లైన్స్ క్లబ్ హాల్లో ఆదివారం జరిగినఉమ్మడి అదిలాబాద్ జిల్లా కరాటే టాలెంట్ హంట్ 2025 సబ్ జూనియర్ క్యాడేడ్ జూనియర్ అండర్ 21 సీనియర్స్ వివిధ భాగాల్లో రామకృష్ణాపూర్ కి చెందిన కరాటే ప్లేయర్స్ తమ ప్రతిభను కనబరిచారు తస్విక, సమ్ వేధ్య ,అశ్విత్ ,దీక్షిత ,అనన్య ,ప్రహర్షిని ,సాయి వర్షిత, సంజన్, విష్ణు ప్రియ, కటాస్, స్పారింగ్ బాగాల్లో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించుకున్నారు, గతంలో జాతియ స్థాయి పోటీలో గెలుపొందిన ప్లేయర్స్ ని గుర్తించి డిస్టిక్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ వారు టాలెంట్ హంట్ 2025 అవార్డు లను కూడా అందజేశారు అని సీనియర్ కరాటే మాస్టర్ జుల శ్రీనివాస్ తెలియజేశారు, గెలుపొందిన ప్లేయర్స్ ని టౌన్ ప్రెసిడెంట్ పల్లె రాజు ఇంటర్నేషనల్ మెజీషియన్ భాస్కర్ , పి.ఈ.టి ధరన్ రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియం వాకర్స్ జూల శ్రీనివాస్ నీ మరియు ప్లేయర్స్ ని అభినందించారు.

# రేణుక ఫౌండేషన్.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 25: మెదక్ జిల్లా. శివంపేట మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎంచర్ల భాను ప్రసాద్, ఎంచర్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా స్థాపించబడిన రేణుక ఫౌండేషన్. ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం మండలంలోని అనాధ పిల్లల ఉన్నత విద్యను అభ్యసించడానికి మౌలిక సదుపాయాలు కల్పించడం, మరియు పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా ఒక పూట భోజనాన్ని ఏర్పాటు చేయడం, మండల వ్యాప్తంగా సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేయడమే రేణుక ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. మండలంలోని శుభకార్యాలు,పుట్టినరోజులు,పెళ్లిరోజులు జరుపుకునే వారు రేణుక ఫౌండేషన్ ద్వారా తమకు తోచిన సహాయాన్ని అనాధ పిల్లలకు, పేద ప్రజలకు అందించవచ్చని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9392855946,8347311562

## జగదాంబ సంత్ సేవాలాల్ ఆలయ ధ్వజస్తంభానికి విరాళం.

అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు అంసాన్పల్లి చంద్రశేఖర్ రెడ్డి.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 25:మెదక్ జిల్లా. శివంపేట మండలం,లింగోజిగూడ తండాలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ జగదాంబ,సంత్ సేవాలాల్ గుడికి పిల్లుట్ల గ్రామ వాస్తవ్యులు అంసన్పల్లి రాఘవ రెడ్డి తనయుడు చంద్రశేఖర్ రెడ్డి ధ్వజస్థంభం ప్రతిష్టాపనకు తన సొంత నిధులు 60,000 వేల రూపాయలు విరాళం అందించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మరియు ఆలయ నిర్మాణాలలో తన వంతుగా సహాయం చేస్తూ గ్రామంలో చుట్టుపక్కల గ్రామాలలో గుర్తింపు పొందిన వ్యక్తిగా చెప్పుకోవచ్చు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాలోత్ గన్యా, కమిటీ సభ్యులు, తాండవాసులు, పిలుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్, లక్ష్మయ్య, పిల్లి మధు, పెద్దపులి సతీష్, గొల్ల స్వామి, గాండ్ల ఆంజనేయులు, హనుమంతు పిల్లి సుధాకర్, అందే నర్సింలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నాగార్జున సాగర్ జలాశయంకు పోటెత్తుతున్న వరద ప్రవాహం

నల్గొండ ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ :ఆగస్టు:25నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ జలాశయంకు పోటెత్తుతున్న వరద ప్రవాహం26 క్రస్ట్ గేట్లు ఎత్తివేత4 గేట్లు పది అడుగులు ,22 గేట్లు ఐదు అడుగుల మేర పైకి ఎత్తి 2,21,410 క్యూసెక్కుల నీటినీ దిగువకు విడుదలఇన్ ఫ్లో : 2,74,103 క్యూసెక్కులు.ఔట్ ఫ్లో :2,74,103 క్యూసెక్కులుప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం : 590.00 అడుగులు.ప్రస్తుత నీటి మట్టం : 584.80అడుగులుగా ఉందిపూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం : 312.0450 టీఎంసీ లుప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం : 296.8580 టీఎంసీలుప్రధాన జల విద్యుత్ కేంద్రంలో కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి.దీంతో సాగర్ కు వచ్చే పర్యాటకుల సందడి ఒక పండగ వాతావరణంలా ఉంది,సాగర్ అందాలని చూసేందుకుఆదివారం సెలవు రోజు కావడంతో బుద్ధవనం,సాగర్ డ్యాం, విద్యుత్తుజలకేంద్రం,కొత్త బ్రిడ్జి,విజయవిహార్,లాంచీ స్టేషన్,హోటళ్లు,లాడ్జీలు,పర్యాటకులతో కిట కిట లాడాయి



## నేడే దొంతి గ్రామంలో మట్టి వినాయకుల పంపిణీ.

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్త. ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేయనున్న నర్సాపూర్ ఎమ్మెల్యే.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 25 :మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామ వాస్తవ్యులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని పర్యావరణ కాలుష్యం తగ్గించే విధంగా అడుగులు వేస్తూ వినాయక చవితి సందర్భంగా ప్రజలందరూ పిఓపి తో తయారు చేసినటువంటి వినాయక విగ్రహాలు తేవద్దని చెబుతూ నాణ్యమైన మట్టితో తయారు చేయించిన గణపతి విగ్రహాలు మంగళవారం దొంతి గ్రామంలో ఉదయం 10 గంటలకు నర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రజలందరికీ ఉచితంగా పంపిణీ చేయుచున్నారు. దయచేసి ప్రజలంతా వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వినాయక విగ్రహాలను తీసుకువెళ్లాలని కోరుచున్నారు.






## మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 25/ భద్రాద్రి కొత్తగూడెం : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో, కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ (జి.ఎం.) ఎం. షాలేం రాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడటం మనందరి ప్రాథమిక బాధ్యత అని చెప్పారు. అందులో భాగంగానే ఈ మట్టి విగ్రహాలను ఉద్యోగులకు అందిస్తున్నామని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించి పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ముందుగా ఆయన ఉద్యోగులందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ కౌన్సిలింగ్ మెంబర్ షైక్. హుమాయూన్, ఐఎన్టీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓ టు జీఎం జి.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజినీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం (ఫైనాన్స్) కే. సుమలత, ఏజీఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డీజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డీజీఎం (ఐఈ) ఎన్. యోహాన్, ఇతర విభాగాధిపతులు, అధికారులు, జి.ఎం. కార్యాలయ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి..: గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్.

**ప్రజా గొంతుక రిపోర్టర్/నూక రాందాసు**

గోదావరిఖని పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్, గోదావరిఖని టూ టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ,మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు. మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు.విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి, నిపుణులతో పనులు చేయించండి.మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు, ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దుడి జె లకు అస్సలు అనుమతి లేదు . రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దు.మైక్లు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉంచాలిమండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలివర్షాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలి. భక్తుల తాకిడికి తగినట్లు మండపాల దగ్గర ఏర్పాట్లు తప్పనిసరి. గణేష్ మండపాల వద్ద ఇతర మతాలను, వ్యక్తులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం, పాటలు ప్లే చేయడం చేయకూడదు గణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదు.గణపతి మండపాలు ఏర్పాటు చేసే దగ్గర కచ్చితంగా రెండు డ్రమ్ములలో వాడరు ఒక ఐదు బస్తాలలో ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఏర్పాటు చేయాలి అనుకోని అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగపడతాయి. రాత్రి పడుకునేటప్పుడు ఖచ్చితంగా మండపలను కర్టెన్స్ తో, కానీ ఏదైనా రేకులు, ఇతర వస్తువులు అడ్డుపెట్టాలి. లోపలికి జంతువులు గాని లేదా ఇతర వ్యక్తులు లోపలికి రాకుండా, దేవుని వద్ద దీపాలు ఉంటాయి కనుక గాలి కి అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కనుక భద్రత దృష్ట్యా క్లోజ్ చేసుకోవాలి.వాహనాలు పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి, ట్రాఫిక్కు ఆటంకం కలిగించరాదు.మండపాల దగ్గర తగిన శుభ్రత పాటించాలి.పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి. మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా). మరియు కమిటీ ప్రెసిడెంట్/కన్వీనర్/సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి.అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి.రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ నిలిపి వేయాలని తెలిపారు. డీజే లు నిషిద్ధమని పేర్కొన్నారు. మండపాల వద్ద పర్యవేక్షణ కోసం కమిటీ సభ్యులు ఇద్దరు ఎల్లప్పుడు ఉండాలన్నారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద భక్తి భావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ హెచ్చరించారు. గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని పోలీసు వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరి ఇన్స్పెక్టర్ ప్రసాదరావు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష,తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## ఎరువులకోసం రైతుల గోస

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు25//హత్నూర మండలం లో ఎరువులకోసం రైతులు నానా గోస పడుతున్నారు.సోమవారం ఓ ఎరువుల దుకాణం వద్ద గుమిగూడి ఎరువులకోసం రైతులు ఒకరి నొకరు తోసు కోవడం తో ఘర్షణ వాతావరణం ఏర్పడింది.అంతలోనే ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి అక్కడికి చేరుకుని గుమిగూడి ఉన్న రైతులను సముదాయించి వారిని క్యూలో నిల పెట్టారు.కాగా గత వారం రోజులుగా దుకాణాల చుట్టు తిరిగిన ఒక్క యూరియా బస్తా కూడా దొరకలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసిన సమయానికి యూరియా దొరకడం లేదని,నానా గోస పడుతున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు

## మండలస్థాయిలోఎస్.జి.ఎఫ్. క్రీడలు

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 25 / భద్రాద్రి కొత్తగూడెం :మండల స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలు మంగళవారం, ఆగస్టు 26న శ్రీరామచంద్ర మెయిన్ హైస్కూల్, కూలిలైన్ నందు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ తెలిపారు.క్రీడల నిర్వహణకు సంబంధించి పిడి మరియు పిఈటీలతో ఈరోజు ఒక సమావేశం నిర్వహించి, కార్యాచరణను సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ క్రీడలలో కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, 100 మీటర్స్, 200 మీటర్స్, షాట్‌పుట్ వంటి అంశాలలో విద్యార్థుల ఎంపికలు జరుగుతాయి.మండలంలోని అన్ని పాఠశాలల నుండి ఆయా క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి, ఆగస్టు 26న ఉదయం 9 గంటలకు రామచంద్ర హైస్కూల్‌కు రిపోర్ట్ చేయాల్సిందిగా డాక్టర్ ప్రభు దయాల్ సూచించారు.ఈ క్రీడల ఆర్గనైజింగ్ కమిటీలో ధర్మమ్మ, మంజుల, వసంత, సరిత, లావణ్య, సంజీవ్ కుమార్, షరీఫ్, సుధాకర్ సభ్యులుగా వ్యవహరించనున్నారు.



## హైదరాబాద్ సీటీ సివిల్ కోర్ట్ జడ్జిగా పాల్వంచ వాసి

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి /కరుణాకర్./పాల్వంచ. కామారెడ్డి జిల్లా. పాల్వంచ మండల వాసి. మన మాదిగ ముద్దుబిడ్డ పాల్వంచ మండల నివాసి న్యాయవాదిగా. బిందు జూనియర్ సివిల్ జడ్జిగా సిటీ కోర్ట్ హైదరాబాదులో బాధ్యతలు చేపట్టబోతున్న తరుణంలో మన మాదిగ జాతి తరపున శుభాకాంక్షలు ఎంతో కష్టపడి జడ్జి ఉద్యోగం సాధించిన మన దళిత ముద్దుబిడ్డను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని నిరంతరం చదువు పై దృష్టి పెట్టి ఆకలి అయితే అన్నంతో పాటు అక్షరాలు తినాలి అని మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య చెప్పినట్లు మన జాతి ముద్దుబిడ్డలు ప్రణాళిక ప్రకారం చదివి అనుకున్న లక్ష్యాన్ని చదువు పోరాటం చేయాలని నా యొక్క సూచనలు జై మాదిగ జై జై దళిత దళిత జాతి తరపున బిందుకు శుభాకాంక్షలు తెలుపుతున్న మీ ఆర్ బాగయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు






## అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

నల్లగొండ జిల్లా ప్రతినిధి /షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:25నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హలియా పట్టణంలోని స్థానిక ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాల లోని విద్యార్థులకు అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎం ఈ వో గుండా కృష్ణమూర్తి మాట్లాడుతూ అమీర్అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలురకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవ లో ముందు ఉండటం అభినందనీయం తాను సేవ చేచేయ్యడమే కాకుండా మిత్రులు శ్రేయోభిలాషులని సేవమార్గంలో ప్రోత్సహిస్తూ వారిని కూడా భాగం చేస్తూన్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనారిటీ నాయకులు మజహర్ మొయినోద్దీన్ , మాట్లాడుతూ శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదం తో పదిమందిని కలుపుకుపోయే మనస్థత్వం తో అమీర్అలి ఫౌండేషన్ స్థాపించి ఆనారోగ్యం తో భాదపడుతున్న నిరుపేద కుటుంబాలకి చేయూతగా సహాయం అందించటం రక్త కొరత లేని సమాజం కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యులు ఉపాధ్యాయులు మరియు గడ్డం రమణయ్య ఖదీర్, బలరాం, గౌస్ బాబ, యూసుఫ్, కరిష్మా, పాల్గొన్నారు



## ప్రజావాణి ఫిర్యాదుల పై ప్రత్యేక దృష్టి

### పెట్టి, పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక) ఆగస్టు 25 ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 45 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు.ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అనుముల ఎమ్మార్వోగా..... బనావత్ శాంతి లాల్ నాయక్

నల్లగొండ జిల్లా ప్రతినిధి /షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్:ఆగస్టు:25నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన బనావత్ శాంతి లాల్ నాయక్‌కు టిఆర్జిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతంఅనుముల మండల నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన బనావత్ శాంతి లాల్ నాయక్‌కు టిఆర్జిఎస్ సంఘం ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్ నాయక్ అన్నారు. సోమవారం అనుముల ఎమ్మార్వో ఆఫీస్ లో ఎమ్మార్వో బనావత్ శాంతి లాల్ నాయక్ కి టి ఆర్ జి ఎస్ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు తినిపించి,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ,శాంతి లాల్ నాయక్ అనుభవజ్ఞుడైన అధికారి.ఆయన ఆధ్వర్యంలో అనుముల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయి.ప్రజలకు చేరువగా ఉండి పారదర్శక పాలనను అందిస్తారని మేము విశ్వసిస్తున్నాం" అని పేర్కొన్నారు.స్వాగత కార్యక్రమంలో టిఆర్జిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్ టిఆర్జిఎస్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జటావత్ చంద్రుడు నాయక్ అనుముల ఏ ఎస్ ఓ రవి నాయక్ టిఆర్జిఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సభావత్ శివ నాయక్ నియోజకవర్గ మహిళ ప్రధాన కార్యదర్శి లావుడియా కవిత బాయి, ఉద్యోగ నాయకురాలు విజయబాయి ఈశ్వరి బాయ్ తదితరులు పాల్గొన్నారు





## జర్నలిస్టుల సంక్షేమం టియుడబ్ల్యూజే(ఐ జె యు) తోనే సాధ్యం

-జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 ( ప్రజా గొంతుక ) జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ లిస్టు సంఘం (టి యు డబ్ల్యూ జె ) నిరంతరం పాటుపడుతుందని సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అన్నారు. సోమవారం సూరారంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......సంఘం పటిష్టత కోసం సభ్యులు పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా సెప్టెంబర్ 5వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ సభ్యులుగా నమోదు చేయాలని సూచించారు. సంఘంలో సభ్యులైన వారి వివరాలు కార్మిక శాఖలో నమోదు చేయించబడతాయని తెలిపారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఐక్యమత్యంతో ఉంటేనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపకపోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సాయిబాబాలు మాట్లాడుతూ జిల్లా కమిటీ పిలుపుమేరకు కార్యవర్గ సభ్యులంతా సభ్యత నమోదులను చేపట్టాలని కోరారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదుకు బాధ్యులను వేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర చారి, దయాకర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధికారి శేషారెడ్డి, స్థానిక సభ్యులు గ్రంథాలు, రాజేందర్, కృష్ణ గౌడ్, శాంతన్, శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.




## సకాలంలో రైతులకు యూరియా అందించాలి... సీపీఎం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్:ఆగస్టు:25 సకాలంలో రైతులకు యూరియా అందించి పంట పొలాలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ లు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో పార్టీ జిల్లా కమిటీ పిలుపుమేరకు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి సరిపడా యూరియా అందించడంలో వివక్ష చూపిస్తుందని అన్నారు. నాట్లు వేసి నెలరోజులు గడుస్తున్న యూరియా దొరకక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. యూరియా కొరకు రైతులు రోజు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, అరకోరగా వచ్చే యూరియా కొరకు రోజంతా లైన్లో నిలబడి ఒకటి, రెండు బస్తాలు దొరకడమే గగనం అయిపోయిందని, సొసైటీల ద్వారా వచ్చిన యూరియాను అధికార పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు కాజేస్తున్నారని సామాన్య రైతులకు కష్టతరంగా మారిందని అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్ దందా నడుస్తుందని ఫర్టిలైజర్ షాపులలో ఇష్ట రాజ్యాంగ అధిక ధరలకు విక్రయిస్తూ, పైగా ఇతర పురుగు మందులు కూడా కొనుగోలు చేయాలని నిబంధనలు పెట్టి రైతులను దోచుకుంటున్నారని వారు అన్నారు. రాష్ట్రానికి కావాల్సినంత యూరియా అందించడంలో బిజెపి ప్రభుత్వం, బిజెపి యెతారా ప్రభుత్వాల రాష్ట్రాల పైన వివక్ష చూపిస్తుందని, కేంద్రం నుంచి కావాల్సినంత యూరియా రాబట్టడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోరాడాలని అన్నారు. ఖరీఫ్ కు ముందు ప్రభుత్వం,అధికారులు కావలసినంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని పేర్కొన్నారని, ఇప్పుడు ఆ స్టాక్ అంతా ఏమైపోయినట్లని వారు ప్రశ్నించారు. దళారులు, వ్యాపారస్తులు అక్రమ నిలువలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అటువంటి వారిపైన తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మలికంటి చంద్రశేఖర్, నల్లబోతు సోమయ్య, కుంచెం శేఖర్, వింజమూరు శివ, వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, పాలోజు సుదర్శన్, తోటపల్లి బాల నారాయణ, కోదండ చరణ్ రాజు, నడ్డి నాగరాజు, బొడ్డు లింగయ్య, కోమండ్ల ఆంజనేయులు,విష్ణు, గణపతి సైదయ్య, కొమ్ము వేణు, కిషన్, నాగిళ్ల రాజయ్య,అన్నేబోయిన లక్ష్మయ్య, కంచర్ల సైదులులి తదితరులు పాల్గొన్నారు,



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యూరియా కొరతపై ధర్నా కార్యక్రమం.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 ఆగస్టు 2025. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, ఈరోజు నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా, యూరియా కొరత పైన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది..రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రెండు పార్టీలు కూడా యూరియా కొరత సృష్టించి రైతులను మోసం చేస్తున్నాయి.. రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు నానో యూరియా పైన రైతులకు సరైన అవగాహన కల్పించకుండానే షరతులు పెట్టి యూరియా బస్తాలు కొనాలంటే నానో ఏరియా కొనాలని రైతులను వేధిస్తున్నారు.. బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారు.. నర్సంపేట నియోజకవర్గం లో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పందించకపోవడం దురదృష్టకరం. నర్సంపేట నియోజకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఇంత అసమర్ధ మైన, జవాబు దారి తనం లేని ఎమ్మెల్యేను ప్రజలు ఇప్పటివరకు చూడలేదు. కాంట్రాక్టు పనులలో, సంక్షేమ పథకాల పేరుతో కమిషన్లు వసూలు చేయడమే తప్ప ఈ కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ అభివృద్ధినీ ఏనాడూ పట్టించుకోలేదు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, 10 సంవత్సరాలు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారనీ, ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాలేదనీ, రాష్ట్రంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి, ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి రైతును అందుకున్నది కేసీఆర్ ప్రభుత్వం మే అని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లకోసం రైతులకు అనేక హామీలు ఇచ్చారని ,ఇవాళ గద్దెనెక్కిన తరువాత రైతులను ఏ దుస్థితి తీసుకువచ్చారో ,గత నెల రోజులుగా యూరియా కొరకు ఆందోళన చేపడుతున్న కూడా, బిఆర్ఎస్ పార్టీ వాళ్ళే కావాలనే ధర్నాలు చేపడుతున్నారని దుష్ప్రచారానికి ఒడిగడుతున్నారు. రాష్ట్రానికి రావాల్సినటువంటి యూరియా కెసిఆర్ గారి నాయకత్వంలో, 10 సంవత్సరాల ప్రభుత్వంలో మే 30 వరకు వానకాలం సీజన్ కు 40 శాతం మించి పి ఎ సి ఎస్ గోదాం లలో నిల్వలు ఉంచడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రికి మంత్రులకు ఎమ్మెల్యేలకు 12 శాతం కమిషన్ల పైనున్న చిత్తశుద్ధిగాని , జాగ్రత్తలు గానీ రైతుల పట్ల తీసుకోకపోవడమే ఈ దుస్థితికి కారణం . రైతులు 10 ఏండ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి రైతులువచ్చారు. రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ,సీనియర్ నాయకులు, పి ఎ సి ఎస్ ఛైర్మెన్,డైరెక్టర్, క్లస్టర్ బాధ్యులు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు రైతు నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.









# అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమన్నఎమ్మెల్యేకేపీ.వివేకానంద్

జగద్గిరిగుట్ట ఆగస్టు 25 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్య నగర్ లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన భూగర్భ పంపును సోమవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేవాలయానికి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలగకుండా భూగర్భ పంపును ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, అభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. అనంతరం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ముఖద్వారమును వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు బాబు గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ కుమార్, సభ్యులు రవీంద్ర చారి, జయశ్రీ, వెంకటేష్ గౌడ్, కిరణ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరాగౌడ్, పాపిరెడ్డి, అజమ్, మద్ది శీను, త్రివేణి, నాగరాజు, ప్రభాకర్, హనుమంత్,ఆర్యవైశ్య నాయకులు నేతి శంకర్ గుప్తా, పార్షి ప్రకాష్ గుప్తా, తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగూరి ప్రవీణ్ గుప్తా, ఉప్పల రమేష్ గుప్తా, సతీష్ బాబు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని సమస్యలపై ఉప తహసిల్దార్ కు వినతి పత్రం.

అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు మండల అధ్యక్షులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 25:




మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని పలు సమస్యలపై మండల ఉప తహశీల్దార్ గారికి భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి, బీజేపీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అనంతరం వాల్దాస్ మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, శివంపేట పట్టణంలోని చెరువు కట్ట మీదుగా పిల్లుట్ల, అల్లీపూర్, రత్నాపూర్, తాళ్లపల్లి తండా, కొత్తాపేట్ గ్రామాలకు వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అక్కడ బీటీ రోడ్డును వేసి ఆ సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. ఇటీవల మెదక్ జిల్లాలోని ఎక్కడ లేని విధంగా శివంపేట మండలంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడడం వల్ల మండలంలోని పలు గ్రామాలలో ప్రధాన రహదారులు, ఇళ్ళు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని మరియు ఈ అతి భారీ వర్షాలకు మండలంలోని రైతుల పంటలు మునిగి చాలా నష్టపోవడం జరిగిందని వారికి తగిన నష్టపరిహారాన్ని అందజేయాలని ఆయన అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేద ప్రజలకే మంజూరు చేయాలని చెప్పారు, రెవెన్యూ సదస్సుపై వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని మండల ఉపతహశీల్దార్ మహమ్మద్ షఫీయోద్దీన్ కి వినతి పత్రాన్ని అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి , మాజీ సర్పంచ్ గోప్యా నాయక్ , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ , సీనియర్ నాయకులు నర్సారెడ్డి , శ్రీనివాస్ గౌడ్ , యువమోర్చా అధ్యక్షులు భాస్కర్, మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, విఠల్ నాయక్, నర్సింలు, సుధాకర్, షాదుల్ల, మహేష్, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు రామ్ రెడ్డి, రాజు, బాల మల్లేష్, సికిందర్, భాస్కర్, రాంసింగ్ నాయక్, భిక్షపతి, రత్నాకర్, శివ శంకర్, అశోక్, రాజు, రవి కళ్యాణ్, చెన్నయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగోజు సుధాకర్ కు ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా ఘనమైన సన్మానం

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తరిగొప్పుల గ్రామానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ మెరుగోజు సుధాకర్ ను ఆదివారం రోజున జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్స్ వర్క్షాప్, నూతన జిల్లా కమిటీ ప్రమాణ స్వీకరోత్సవం లో సుధాకర్ సేవల గాను జిల్లా కమిటీ ఆధ్వర్యంలోమెరుగోజు సుధాకర్ సేవల గాను ఘనంగా సన్మానించడం జరిగినది. అనంతరంఈ కార్యక్రమం లోఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ జనగామ జిల్లా అధ్యక్షుడు కాముని రాము,జిల్లా కార్యదర్శి కొంపెల్లి భాస్కర్, ముఖ్య సలహాదారులు అమృత ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి యాదగిరి యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి మెరుగొజు సుధాకర్ ,తరిగొప్పుల మండల అధ్యక్షుడు ఫోలోజు రాజేష్,తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు పబ్బూజు రామ్ బ్రహ్మాచారి ,సహాయ కార్యదర్శి బెజ్జరబోయిన అరవింద్ ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.





# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతి వద్దు మట్టి గణపతి ముద్దు







ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని సమాజ సేవకుడు కడాలి నాగరాజు తనయుడు ధీరజ్ వెంకట నాగ సాయి గత ఐదు సంవత్సరముల నుండి చిన్న మట్టి గణపతిని తయారు చేస్తూ పలువురు చేత మన్ననలు పొందుతూ అటు స్కూల్ అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థిని, విద్యార్థులు చే శభాష్ అనిపించుకుంటూ తండ్రి వలె ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులు వాడడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలుసుకొని గత ఐదు సంవత్సరాల నుండి మట్టితో చిన్న గణపతిని చేస్తూ అందరిచే ప్రశంసలు అందుకుంటున్నాడు.ఈ సంవత్సరం కూడా పావు అడుగు,అర అడుగు వినాయకుడిని తయారు చేసినాడు. ఇలా ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నారని అంటున్నాడు.

# అస్వస్థకు గురైన చిన్నారులను పరామర్శించినబిజెపిజిల్లాఅధ్యక్షులు

వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్, శివంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 25 :మెదక్ జిల్లా. శివంపేట మండలం,



రత్నాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో ఎలుక పడిన నీళ్లు తాగడంతో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో నర్సాపూర్ ప్రభుత్వం ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు ఈ విషయం తెలుసుకున్న జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల యొక్క ఆరోగ్యంపై పూర్తి వివరణ తీసుకోవడం జరిగింది. చిన్నారుల తల్లిదండ్రులకు మనోధార్యాన్ని కల్పించారు.అదేవిధంగా సూపరింటెంట్ మరియు డాక్టర్స్ తో మాట్లాడి చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలను కూడా సూపరింటెంట్ కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ మెంబర్ కొండలరావు, శివంపేట మండల బిజెపి అధ్యక్షులు పెద్దపులి రవి, జిల్లా కార్యదర్శి ఎరుకలి బిక్షపతి, నాయకులు నర్సారెడ్డి, అశోక్ సాదుల మండలంలోని నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాస శేఖర్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం

# మాల సంఘాల సన్నాక సమావేశం




ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి ఉప్పల్ నియోజక వర్గంలో ఉన్న 10 డివిజన్ల మాల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం మల్లాపూర్ డివిజన్లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనములో శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు మాస శేఖర్ మాట్లాడుతూ మాలలపై విషం కక్కుతున్న మంద కృష్ణ మాదిగ మతోన్మధుల చేతులో కీలుబొమ్మగ మారడని,అన్నదమ్ముల్లా కలిసున్న దళితులని రాజకీయ ప్రయోజనాల కోసం విభాజించాడని అన్నారు. నియోజక వర్గ మాల జాతి ముద్దు బిడ్డలు ఒకెతాటిపై ఉండలని, మాలలకి జరుగుచున్న అన్యాయాలను,రోస్టర్ విధానాన్నీ వివరించి,కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న వర్గీకరణ కేంద్రప్రభుత్వం అమోదం లేకుండనే రేవంత్ రెడ్డికి నచ్చినట్టు ఏకాభిప్రాయం లేకుండానే తీసుకుని, మాలలకి తీరని అన్యాయం చేశాడన్నారు. వర్గీకరణ నిర్ణయం వెనకి తీసుకోకపోతే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాటం మాలలు చెప్తారన్నారు.ఈ కార్యక్రమములో మాల మహానాడు నాయకులు కోంద్ర లింగస్వామి(జానీ),నియోజకవర్గంలోని మాలలు శంకర్, దేవుళ్ళ పురుషోత్తం, ఏనముల వీరు,మాస దామోదర్, సాయి,విజయ్, రఘు,సుదర్శన్ ,ప్రసాద్, కుమార్,బిక్షపతి,వెంకటేష్ ,అర్జున్,క్రాంతి,సందీప్ భూషణ్ ,రాంబాబు,రవికుమార్,నరేష్,,గణేష్,శ్రీకాంత్ తధితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 25 ఆగస్టు 2025.చెన్నారావుపేట మండలంలోని ఝల్లి గ్రామ నివాసి అయిన మహమ్మద్ జానూమియా



అనారోగ్యంతో, ఆసుపత్రిలో చికిత్స పొందిన ఖర్చులకు గాను ,ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి గౌరవ ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి సహకారంతో ,అతనికి 14 వేల రూపాయల చెక్కును నేడు నర్సంపేట నియోజకవర్గ నాయకులు , చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి అనేది పేద ప్రజలకు వరం అన్ని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేకమైన పథకాలను పేద ప్రజలకు అనుగుణంగా అందిస్తున్నది రాబోవు రోజులలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పథకాలను ప్రారంభించబోతుంది కావున ప్రజలు సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు అని తెలిపారు.ఈ కార్య క్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బాధవత్ బాలు నాయక్, సీనియర్ నాయకులు అంబాల రవి, మైనారిటీ అధ్యక్షులు రఫీ, యాకుబ్ పాషా, జరుపుల ప్రవీణ్, బిట్ల శ్రీనివాస్, రవీందర్, కుమార్, మాచర్ల చెన్నమలు, కొంకాల బాబు, అబ్దుల్,కస్తూరి వీరన్న,లబ్దిదారుడి కుమారుడు అక్బర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప లం:సిపిఎం

# చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ:




(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ, చండూర్): తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యావని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. సోమవారం చండూరు మండల కేంద్రంలోని చండూరు వ్యవసాయ అధికారికి చంద్రికకు సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడ యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర బిజెపి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రానికి9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా, ఇప్పటివరకు5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్రం ఇచ్చిందని దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా పై పోరాడకుండా కల్లప్పగించి చూస్తూ, రైతులను ఇబ్బందులు పెట్టడం ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడం వలన గ్రామాలలో ప్రజా సమస్యలు కుప్పలు కుప్పలుగా పేరుకపోయావని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని, అనేకమంది అస్వస్థకు గురై గాయాలు పాలవుతున్నారని ఆయన అన్నారు. యూరియా కొరతేలేదని అధికారులు చెప్పడం సరైన పద్ధతి కాదని, తెలంగాణ రాష్ట్రానికి రైతులకు సరిపడా యూరియాను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోగుదాల వెంకటేశం, చిట్టి మల్ల లింగయ్య, నారపాక శంకరయ్య, ఇ. వెంకటయ్య, యాదయ్య, నరసింహ రైతులు నారపాకా అశోక్, జలంధర్, మల్లారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పై ర్యాలీ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భారతీయ జనతా పార్టీ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.పార్టీ కార్యాలయం నుండి బీజేపీ శ్రేణులు జండాలు పట్టుకొని తహాశీల్దారు కార్యాలయం వరకు పాదయాత్ర చేశారు. రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహాశీల్దారు శ్రీనివాస్ కి మండల సమస్యల పై వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్య వర్గ సభ్యులు గునూరీ రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల ను వెంటనే అమలు చేసి మహిళల కు నెలకు 2500 రు.ఇవ్వాలి.ప్రతి రైతుకు యూరియా అందే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలి.వికలాంగులకు ఇచ్చే పెన్షన్ వెంటనే ఆరు వేలు పెంచాలి.ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అనర్హులను గుర్తించి అర్హులకు మంజూరు చేయాలని ఆయన కోరారు.మండలంలోని రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలి.అని అన్నారు.ఆర్.ఐ వెంటనేనియమించాలని అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా ఉపాధ్యక్షులు .బిజ్జం శ్రీనివాస్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫ హీమ్ సారియం ధర్మరాజు ప్రధాన కార్యదర్శి ఐర్పా సుబ్బారావు కార్యదర్శి శ్రీనివాసచారి బందా మధు చింతూరు విశ్వనాధ్ కుప్ప మాధవరావు మడకం సమ్మయ్య సంద్రు గొండా వెంకటేశ్వర్లు పర్శిక వినయ్ చింతూరు మోహన్ రావు వి. గంగారాజు మచ్చా వెంకటయ్య.తోట ముత్యాలమ్మ సందీప్. సాయి తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.

భావితరాలకు భవిష్యత్తుకు అండగా ఉందాం. అని తెలిపిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 25 మెదక్ జిల్లా. శివంపేట మండలం పిల్లుట్ల గ్రామ చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ హిందూ బంధువులకు విన్నపం మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.విఘ్నలకు అధిపతివి నీవయ్యా అవిఘ్నమనే ఆశేస్సుల నియ్యవయ్యా వినాయక చవితి నలుగుపిండి నుండి పార్వతిఅమ్మ ఊపిరి పోయగ అవతరించినావు.తల్లి మాటను శిరసావహించిమహాదేవుడుని ఎదిరించినావుపల్లె పట్నం జనులంద నిను కొనియాడుతూ స్వాగతం సుస్వాగతం పలుకుతున్నారు. దివి నుండి బువికి రావయ్య ఓ గౌరీ తనయాపూలు మామిడి తోరణాలతో అలంకరించి కుడుములు ఉండ్రాళ్లు నైవేద్యముగా పెట్టామయ్యా రావయ్య ఓ గణపయ్యవిఘ్నలకు అధిపతివి నీవయ్యా అవిఘ్నమనే ఆశేస్సుల నియ్యవయ్యాభక్తి శ్రద్ధ లతో చేసిన పూజలు అందుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకునే బుద్ధి నియ్యవయ్య తల్లిదండ్రుల కంటే మించిన పుణ్యక్షేత్రాలు ఏమీ లేవు అని భావించి వారి చుట్టూ ప్రదక్షిణలు చేసి గణనాథుడవయినావుకుంజరము వక్త్రము తెచ్చి పెట్టగ నీవు గజాననుడవయినావుమట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. అని ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ హిందూ బంధువులకు పిలుపునివ్వడం జరిగింది.

# గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



కామారెడ్డి ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలొ భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టీజీపీసీబీ నిర్వహంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలొ బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్బంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలొ భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టీజీపీసీబీ నిర్వహంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలొ బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్బంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టి తో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు

వెంకటాపురం, ఆగస్టు 25, ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం లో సైబర్ నేరాలపైప్రజల్లో చైతన్యం కల్పించేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు గేయాలు, నాటికల రూపంలో ప్రదర్శనలు ఇస్తూ ప్రజలకు సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకో కూడదని హెచ్చరించారు. అనుమానాస్పద లింకులు, కాల్స్, మెసేజ్లకు స్పందించరాదని, వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఎవరితోనూ పంచుకోరాదని సూచించారు. అలాగే ఎస్బిఐ బ్యాంకు అందిస్తున్న తక్కువ ప్రీమియం బీమా పథకాలు, ఏటీఎం సౌకర్యాలు, వివిధ సేవలపై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ వెంకటాపురం బ్రాంచ్ మేనేజర్ ఎన్. బుచ్చయ్య, బ్యాంకు సిబ్బంది, కళాకారులు మిరియాల వెంకన్న, ఎడవెల్లి కళ్యాణ్, షెక్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించి శనివారంలోగా వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.

ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్ కామారెడ్డి జిల్లా లో సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 92 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం పై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిశీలించి శనివారంలోగా వివరాలను అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో జలంధర్ రెడ్డి

వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల పులిగిల్ల గ్రామాల లో సోమవారం మండల ఎంపీడీవో జలంధర్ రెడ్డి అంగన్వాడి పాఠశాలలో అటెండెన్స్ రిజిస్టర్ను పరిశీలించారు.అలాగే ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేశారు అలాగే పులిగిల్లలో పల్లె దావకానను సందర్శించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లు.ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 26 ఆగస్ట్ 2025

### యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

# విఫలం: రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం .

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడా యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యావని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం మాట్లాడుతూ .




సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలోని గట్టుప్పల వ్యవసాయ అధికారికి రేవతికి సిపిఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి సరిపడ యూరియా అందించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర బిజెపి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్న రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రానికి9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరముండగా, ఇప్పటివరకు5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేంద్రం ఇచ్చిందని దీంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా యూరియా పై పోరాడకుండా కల్లప్పగించి చూస్తూ, రైతులను ఇబ్బందులు పెట్టడం ఏంటని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు లేకపోవడం వలన గ్రామాలలో ప్రజా సమస్యలు కుప్పలు కుప్పలుగా పేరుకపోయావని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం యూరియా కోసం బారులు తీరుతున్నారని, అనేకమంది అస్వస్థకు గురై గాయాలు పాలవుతున్నారని ఆయన అన్నారు. యూరియా కొరతేలేదని అధికారులు చెప్పడం సరైన పద్ధతి కాదని, తెలంగాణ రాష్ట్రానికి రైతులకు సరిపడా యూరియాను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు చాపల మారయ్య , సిపిఎం మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, పెద్దగాని నరసింహ సీనియర్ నాయకులు ఏం డి రబ్బాని ,రైతు నాయకులు బుచ్చిరెడ్డి, శివన్నగూడెం సింగిల్ విండో చైర్మన్ బలం నరసింహ ,పసుపులచెన్నయ్య, కర్నాటి యాదయ్య,గిరి బిక్షం, బండారు కృష్ణయ్య, కట్ట పెద్ద యాదయ్య, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం...

-ర్యాగింగ్ మన సంస్కృతి కాదు, ఇలాంటి విష సంస్కృతికి ఎవరూ పాల్పడవద్దు, -తోటి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దు,-ర్యాగింగ్ చేయడం నేరం, ఎవరైన ర్యాగింగ్ లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్ట%శీ% ప్రకారం కఠినమైన చర్యలు తప్పవు, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25( ప్రజా గొంతుక ):విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐ పి ఎస్ హెచ్చరించారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అయిన తరుణంలో జిల్లాలో ర్యాగింగ్ నియంత్రణపై జిల్లా ఎస్పీ ఓ ప్రకటన చేస్తూ విద్య సంస్థల యాజమాన్యం కు పలు సూచనలు చేశారు.విద్యా సంస్థ లలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది ప్రోహిబిషన్ అఫ్ ర్యాగింగ్ యాక్ట్ ప్రకారం తీవ్రమైననేర%శీ%గాపరిగణించబడుతుందని ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ, విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు, స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల పై ప్రత్యేక పరివేక్షణ వుండాలని అన్నారు. ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని అందుకు పోలీస్ యంత్రంగం కూడా అవగాహనా కార్యక్రమాలు నిర్వహి స్తుందని అన్నారు. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హైల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని, ఎవరైన పాల్పడితే గురైతే తక్షణమే ప్రిన్సిపాల్ లేదా యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తుపై మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుంది, కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతినిపూర్తిగానిర్మూలించగలుతామని తెలియజేసారు.ఒక విద్యార్థిని ఇంకో విద్యార్థి ఎవరైనా అవహేళన చేసిన, అవమానంగా మాట్లాడిన, ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670306 సమాచారం అందించాలని అన్నారు. ఈ విధంగా సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.



# -ప్రజావాణి కార్యక్రమంతో ప్రజా సమస్యల సత్వర పరిష్కారం...

ప్రజావాణికి 72 దరఖాస్తుల స్వీకరణ, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ( ప్రజా గొంతుక):ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 72 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి అనంతరం చేనేత పెన్షన్లు మరింత పారదర్శకంగా, సులభంగా లబ్ధిదారులకు అందించే విధంగా పోస్టల్ శాఖ ద్వారా ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని అమలు చేస్తూ, ఈరోజు బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, సబ్ పోస్టుమాస్టర్ల 84 మందికి బయోమెట్రిక్ పరికరాలు, స్మార్ట్‌ఫోన్లు కలెక్టర్ అందజేశారు. ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి ఎలాంటి అవాంతరాలు లేకుండా చేనేత పెన్షన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపరిండెంట్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# మట్టి గణపతులను సిద్ధం చేస్తున్న రామకోటి రామరాజు దంపతులు

గజ్వేల్ ఆగస్టు 25 ( ప్రజా గొంతుక )భగవంతుని సేవకు మించిన భాగ్యం మరొకటి లేదని భక్తుల కోసం శ్రీరామకోటి భక్త సమాజాన్ని స్థాపించి గత 26 సంవత్సరాలనుండి ప్రతి వ్యక్తిచే రామకోటి వ్రాపిస్తూ ముక్తి మార్గాన్ని చూపిస్తున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి రామరాజు అనే రామభక్తుడు. వినాయక చవితి పండుగ శుభ సందర్భంగా ప్రతి సంవత్సరం మట్టి గణపతులను తయారుచేసి భక్తులకు ఉచితంగా పంపిణి చేస్తున్నారు. గత 21సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని ప్రచారాన్ని కరపత్రాల ద్వారా తెలియజేస్తూ మట్టి గణపతులను అందిస్తున్నారు రామకోటి రామరాజు. మొదటిగా 20 మట్టి గణపతులను పంపిణి చేశానని అంచలంచెలుగా మట్టి గణపతిని తీసుకపోయే భక్తులు పెరగడం వల్ల ప్రతి సంవత్సరం మట్టి గణపతుల పంపిణి సంఖ్య పెరిగిందని తెలిపారు. రామకోటి రామరాజు భార్య కూడా మట్టి గణపతుల తయారీలో నిమగ్నమయ్యారు. కుమారులు కూడా మట్టి గణపతులకు పంపిణిలో భాగస్వాములవుతున్నారు. రామకోటి రామరాజు భక్తి కుటుంబాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ సేవా అందరికీ సాధ్యం కాదని రామకోటి రామరాజుకె సాధ్యమైదన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల ఆశ జ్యోతి. ఎమ్మెల్యే.మదన్‌మోహన్ రావు

ఎల్లారెడ్డి ప్రజలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్:వైద్యానికి ఎల్. ఓ. సి. రూ 1,10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్./ఎల్లారెడ్డి ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలం, మోడెగాం గ్రామానికి చెందిన పిల్లి నారాయణ గారు అనారోగ్యంతో బాధపడుతూ ఆపరేషన్ తప్పనిసరి అని వైద్యులు వెల్లడించారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న నారాయణ కుటుంబసభ్యులు మన ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 1,10,000 రూపాయల ఎల్‌ఓసి ఇవ్వడం జరిగింది






# 42 బీసీ రిజర్వేషన్ ను అమలు చేయాలి...

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి అని రేవంత్ రెడ్డి సర్కార్ కు డిమాండ్,టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 25( ప్రజా గొంతుక):అదేవిధంగా ఎన్నికల హామీ లో భాగంగా బీసీ లకు బీసీ సబ్ ప్లాన్ ద్వారా ప్రతి సంవత్సరం 20,000 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయిస్తాం అనేహామీనినెలబెట్టుకోవాలి అని అన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం పాతబస్తాండ్ నందు 42% బీసీ రిజర్వేషన్ల కై అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంనకు హాజరై ప్రసంగించినబీఆర్ఎస్వి రాష్ట్ర నాయకు లు కురువ పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎస్పీకి వినతిపత్రం ఇచ్చిన మహిళా సంఘ బృందం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగులను శిక్షించాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కుంట నుండి చింతూరు వెళ్తున్న ఆదివాసీ మైనర్ బాలికపై మద్యం తాగించి అత్యాచారం చేసిన ఆటో డ్రైవర్ మరియు వ్యక్తులను అరెస్టు చేసి శిక్షించాలని కోరుతూ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు పెద్దగ్రోని ఆదిలక్ష్మి,జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ లు అన్నారు.కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజు కి వినతిపత్రం సమర్పించిన అనంతరంకొత్తగూడెం ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు జరిగిన ప్రగతి శీల మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం లో వారు మాట్లాడుతూ ఆదివాసి మైనర్ బాలిక బంధువుల ఇంటికి వెళ్లి వస్తూ తన రక్తసంబంధీకుల దగ్గరికి పోదామని కుంట బస్టాండ్ కు వెళ్లి బస్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కొంతమంది ఆటోలో వచ్చి మేము ఆ వైపునే వెళ్తున్నామని తీసుకెళ్తామని చెప్పి మాయమాటలతో ఆటో లో ఎక్కించుకొని మద్యం తాగించి మత్తు ఎక్కించి ఆ మహిళపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు.మహిళలు ఒంటరిగా పనులకు పోవాలన్న బయటకు వెళ్లాలని భయభ్రాంతులకు గురి అయ్యే పరిస్థితి వస్తుందని ఆరు నెలల పాప నుండి 60 ఏళ్ల వృద్ధుల వరకు అత్యాచారాలు వేధింపులు హత్యలు పెరిగిపోతున్నాయని వారన్నారు.ఎంతోమంది మహిళలు వేధింపులకు గురై బయటకు చెప్పుకోలేకపోతున్నారని కారణం ఏంటంటే దగ్గర ఆధార్ కార్డు లేవని పేరుతోటి ఇంకా భయభ్రాంతులకు గురి చేస్తారని చెప్పుకోలేకపోతున్నారు.కావున రక్షణ శాఖ తక్షణమే ఆధార్ కార్డులు ఉన్నా లేకున్నా వారికి న్యాయం రక్షణ కల్పించాలని వారు కోరారు.ఆదివాసి మైనర్ బాలికపై అత్యాచారం చేసిన దుండగులను అరెస్టు చేసి శిక్షించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కల్తీ కోటమ్మ,వెంకటమ్మ, సంధ్య, రాధ, రమ్య, జానకి, మంగమ్మ,వనజ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు     చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# జిల్లాలో యూరియా సమస్య తీర్చాలని కలెక్టర్ కు వినతి పత్రం.

అందజేసిన తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 25: మెదక్ జిల్లా. శివంపేట మండలం, పాంబండ గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కమూల మైసయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రోజ్ గారికి గత నాలుగు ఐదు రోజుల నుండి రైతులకు యూరియా బస్తాల సమస్యతో ఒకటి రెండు బస్తాలు ఇవ్వడం జరుగుతున్నందున కలెక్టర్ గారికి రైతుల పక్షాన జిల్లాలలోని అన్ని మండలాలకు ఒకలారి నుండి లారీలు యూరియా పంపించగలరని కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. రైతులకు యూరియా సమస్య తలెత్తకుండా చూడాలని కలెక్టర్ గారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారులు మిరియాల చంద్రశేఖర్, మైసయ్య,మోహన్ రైతులు, పాల్గొన్నారు.

# 1/70 యాక్టు, పీసా చట్టాలను జిల్లాలో పకడ్బందీగాఅమలుచేయాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మండిపడ్డారు, ఏజెన్సీ చట్టాలను కాపాడాలని ప్రత్యేక ఏజెన్సీ అధికారిగా భద్రాచలం ఐటీడీఏ పిఓ ని ప్రభుత్వం నియమించడం జరిగింది కానీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ చట్టాలు ఎక్కడ కూడా అమలుకు నోచుకోవడం లేదనీ దినికి గల ప్రధాన కారణం ఐటీడీఏ భద్రాచలం పిఓ అని అన్నారు,1/70 యాక్టు, పీసా చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులకు సహకరిస్తున్నారని మండిపడ్డారు, గిరిజనులకు దక్కాల్సిన గ్రామపంచాయతీలలో ఉన్నటువంటి చైర్మన్ పదవులు అదేవిధంగా ఉద్యోగ అవకాశాలు అన్నీ కూడా గిరిజనులకు రానివ్వకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, భారత రాజ్యాంగంలో ఉన్న గిరిజన చట్టాలను ఏజెన్సీ ప్రాంతాలలో పకడ్బందీగా అమలు జరిగితే ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్నటువంటి చైర్మన్ పదవులతో పాటు మిగతా ఉద్యోగ అవకాశాలు అన్నీ కూడా గిరిజనులకే దక్కుతాయని అన్నారు కానీ వాటిని అమలు చేయాల్సిన అధికారులే దగ్గరుండి మరి గిరిజనేతరులకు సహకరిస్తూ గిరిజనులకు దక్కాల్సిన పదవులు అన్నీ కూడా గిరిజనేతరులకు కేటాయిస్తున్నారని అన్నారు ఏజెన్సీ హక్కులను కాలరాయాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఇప్పటికైనా ఏజెన్సీ హక్కులను ఐటీడీఏ భద్రాచలం పిఓ కాపాడాలని లేనిపక్షంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలి.

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట ఆగస్టు 25 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం శాయంపేట మండల కేంద్రంలో



ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ కు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8158 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే డబ్బులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు అని అన్నారు ప్రైవేటు ప్రభుత్వ విద్యాసంస్థలు విద్యార్థులు డబ్బులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని అంటున్నారన్నారు గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న కూడా ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు విద్యారంగ సమస్యలను దృష్టిలో పెట్టుకోని రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్స్ ను ఫీజు రీయింబర్స్ ను వెంటనే విడుదల చేసి రాష్ట్రానికి విద్యశాఖ మంత్రిని నియమించాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, మంద రాజకుమార్, సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.



# టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం

ముఖ్య అతిథి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి ప్రజా గొంతుక భువనగిరి న్యూ డైమెన్షన్ స్కూల్లో రాజనర్సింహారావు ఐటిఎఫ్. జె 60 ఇంటర్నేషనల్ టెన్నిస్ టోర్నమెంట్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం ప్రారంభోత్సవం చేశారు

# మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బుటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ముందుగా జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ వినాయకుడిని ప్రతిష్టించే ప్రతి ఒక్కరికి మట్టి వినాయకుని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మన హిందూ సంప్రదాయాలు కాపాడుతూ గౌరవించుకోవాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు.

# బిజెపి చౌటుప్పల్ మండల నూతన కార్యాలయం ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ సోమవారం రోజు భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండలం లో నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ గంగిడి మనోహర్



రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి చౌటుప్పల మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి దూడల బిక్షపతి గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్ భక్తుల జంగయ్య గౌడ్ చినుకుని మల్లేశం యాదవ్ ములుగు వెంకటేశం గౌడ్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి రమణ గోని శంకర్ పోలోజు శ్రీధర్ బాబు ఆల చిరంజీవి కయితి రమేష్ గౌడ్ దుర్గా కృష్ణ యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్, పుట్టపర్తిని బాలరత్నం నాటి మల్లేష్ గౌడ్ పర్నే శ్రీనివాస్ రెడ్డి పి శ్రీనివాస్ చారి బర్మ నాగరాణి నూనె మాధవి దిండు భాస్కర్ గౌడ్ కట్ట కృష్ణ మునగాల తిరుపతిరెడ్డి వనం సత్యనారాయణ బద్దం రవీందర్ గౌడ్ కోయడ స్వామి గౌడ్ అల్మాస్పేట గౌతమ్ బోయ సంజీవ తంగేళ్ల వెంకటేశం తాటి శ్రీనివాస్ మునుకుంట్ల వెంకటేశం గౌడ్ నూనె సహదేవ్ రాధారం సత్తయ్య లగోని పాండు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ భారత్ సేవా సహకార ఫోరం చౌటుప్పల ఆధ్వర్యంలో బసవరాజ్ శ్రీనివాస్ సౌజన్యంతో బిఎస్ఎస్ఎఫ్ ట్రస్ట్ సభ్యులు బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలోతెలంగాణ చాంబర్స్ చైర్మన్ రెడ్డి రాజు చేతుల మీదుగా మట్టి విగ్రహాల పంపిణీ భారత్ సేవ సహకార ఫోరం గత దశాబ్ద కాలం నుండి సమాజ సేవలు ముందుండి అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా ఉన్నది గత కొన్ని సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లో మట్టి వినాయకుల పంపిణీ ఉచితంగా నిర్వహిస్తా ఉంది సొమవారము రోజు చౌటుప్పల పురపాలక కేంద్రంలో ట్రినిటీ హై స్కూల్ వద్ద ఉచిత మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ప్రజలంతా కూడా మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఈ కార్యక్రమం ముఖ్య అతిథి వెన్ రెడ్డి రాజు కోరారు భారత్ సేవ సహకార ఫోరం సంస్థ చౌటుప్పల్ ప్రాంతంలో కరోనా సమయంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఇలాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజాసేవలో ముందుండాలని కోరారు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బి.ఎస్.ఎస్ ఎఫ్ సంస్థ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ని అభినందిస్తూ కొనియాడారు ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల దేవి కేబుల్ అధినేత పోలో శ్రీనివాస చారి శ్రీలత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై నిజం 6టీవీ వినూత్న ప్రయత్నం

ట్రాఫిక్ నిబంధనల పోస్టర్లను అతికించిన ట్రాఫిక్ సిబ్బందిసహకరించిన ట్రాఫిక్ సిబ్బందికి పోలీస్ శాఖకి కృతజ్ఞతలు తెలిపిన నిజం 6టీవీ యాజమాన్యం ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజం 6టీవీ వినూత్న ప్రయత్నం చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై తయారు చేయించిన వాల్ పోస్టర్లను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆవిష్కరించిన విషయం తెలిసిందే. దానిలో భాగంగా కామారెడ్డి పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బంది పాలుపంచుకోగా ఈ పోస్టర్లను ఆటోలకు



అతికించడం జరిగింది. ఆటో యజమానులు స్వచ్ఛందంగా పోస్టులను అతికించుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిజం 6టీవీ ని అభినందించారు. ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు ఇంకెన్నో చేయాలని అట్టి కార్యక్రమాలకు కామారెడ్డి పోలీస్ శాఖ ఎల్లవేళలా సపోర్టుగా నిలుస్తుందని తెలియజేశారు. అలాగే నిజం 6టీవీ యాజమాన్యం బానోత్ రవి, ఐలేని రాజు మాట్లాడుతూ కామారెడ్డి పోలీస్ శాఖ, ట్రాఫిక్ శాఖ, అలాగే డి.ఎస్.పి చైతన్య రెడ్డి, పట్టణ సీఐ నరహరి, రూరల్ సీఐ రామన్, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, జర్నలిస్టులు, ఆటో యాజమాన్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి టీ యాదేష్

కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసింది మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు టి.యాదేష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో... భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల అధ్యక్షులు టి.యాదీష్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్చి అబద్దపు మమీలతో ప్రజలను మోసం చేసినందుకు గాను మండల కేంద్రంతో నిరసన ర్యాలి చేపట్టి ' ఎంపీడీఓ ' కి మేవా రండమ్ ఇవ్వడం జరిగింది. పేదప్రజలకు ఇచ్చిన హరీలు తక్షణమే అమలు చేయాలని వారతీయ జనతా పార్టి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముక్య నాయకులుకార్యక్రమం ముక్య అదిరి విశేపి రాష్ట్ర నారుకులుబీ ప్రేమరాజీయాదవ్. బీజేపీ జాతీయ కారవర్గ సబ్యులు పాపయ్య గౌడ్ రాష్ట మహేశ్వరం నియోజక వర్గ ఇంచారు అందెల శ్రీరాములు యాదవ, రంగారెడ్డి జిల్లా-ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్, చేవెళ్ళ పార్ల మెంట్ కో కన్వీనర్ కే. అనంతయ్య, జిల్లా కార్యదర్శి ఆంజల్లా యాదయ్య, జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి 9. సుదర్శన్ యదవ్, రాష్ట్ర ఎస్టి మోర్చ అదికార ప్రతనక మోర్చ రాష్ట్ర నాయకులు పంతునాయక్ జిల్లా కేన్సిల్ మెంబర్ మాదవ చారీల్చి మహిళా వేరు అద్యక్షురాలు మహీశ్వరి, ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు మనోహర్ ఎస్టి రాష్ట్ర నాయకులు మోషననాయక్, బీజేవైఎం ముండల అద్యక్షులు శ్రావణ్, మాజి సర్పంచులు, బుగ్గన శంకర్, టీ. అనివాస్, మాణి ఎంపిటిసి కృష్ణనామక భారతీయ జభాతపార్టీ సీనియర భాయకులు భూత అద్యక్షలు, కార్యకర్తలు" పాల్గొనడం జరిగింది.



RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 26 ఆగస్ట్ 2025

# టి ఎల్ ఎం మేళా విజయవంతం చేయండి



గండీడ్ ఆగస్టు 25 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం టి ఎల్ ఎం మేళాను నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్ తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన బోధన ఉపకరణాలను మేళాలో ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

# తెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు



సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి ప్రజా గొంతుకతెలంగాణ అంటేనే త్యాగాలు పోరాటాలు అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అనేక పోరాటాల తోటి త్యాగాలతోటి జైలు నిర్బంధాలను లెక్కచేయకుండా రబ్బర్ బుల్లెట్లను లెక్కచేయకుండా రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను నేటి వరకు గుర్తించకపోవడం దారుణమని ఆయన అన్నారు జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలని ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని హామీ లో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలముతో పాటు 30 వేల రూపాయల పెన్షన్ ఇంటి స్థలాలు హెల్త్ కార్డు ఇచ్చి వెంటనే హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# సరూర్‌నగర్ దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 25:) మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని సరూర్‌నగర్ డివిజన్‌లో పంజాల అనిల్‌కుమార్ కాలనీ,గాయత్రీ నగర్,వెంకట సాయి నగర్ కాలనీలో శ్రీ అభయాంజనేయ విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయ ప్రవేశద్వార ప్రారంభోత్సవం మరియు



వార్షికోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తో కలిసి మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ వారు సబితా ఇంద్రారెడ్డి ని మెమెంటో, శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,సబితమ్మ అభిమానులు,కాలనీ ప్రజలు,భక్తులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రాంచి పోస్ట్ మాస్టర్లకు పెన్షన్ పంపిణీకి నూతన మొబైల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ కి కొత్త మొబైల్స్ మంత్ర ఫింగర్‌ప్రింట్ డివైస్ అండ్ స్క్రీన్ గార్డ్ అడాప్టర్ పంచ్ అండ్ కేబుల్ పూర్తి సెట్ ను పంపిణీ చేయడం



జరిగింది, మొత్తము 211 సెట్స్ జిల్లాకు రావడం జరిగింది ఈ మొబైల్స్ ఉపయోగించి ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా పెన్షన్ పంపిణీ అనేది చేయడం జరుగుతుంది అదేవిధంగా ఎవరికైనా ఫేస్ రికగ్నైజేషన్ రానియెడల మంత్ర డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ తెలియజేసినారు. వీటి ద్వారా పెన్షన్ పంపిణీ నేరుగా లబ్ధిదారులకు చేరుతుంది. అంతేకాకుండా చాలా తక్కువ సమయంలో ఎక్కువ పెన్షన్లు పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎవరి పెన్షన్ వారే నేరుగా వచ్చి తీసుకొనడానికి ఒక మంచి సదవకాశం ను ఈ ప్రభుత్వం పెన్షనర్స్ అందరికీ కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అడిషన్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, టీజీ ఆన్లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్, డిపిఎం పెన్షన్స్ శోభా రాణి హాజరైనారు

# ఇళ్ల పట్టాలపై మందమారి ఎమ్మార్వోకి వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం మందమర్రి భారతీయ జనతా పార్టీ మండల్ ప్రెసిడెంట్ సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో పలు సమస్యలపై ఎమ్మార్వోకి వినపత్రం అందించారు ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ 2009 వ సంవత్సరంలో శంకుస్థాపన చేసినటువంటి లెదర్ పార్క్ ఇప్పటివరకు కూడా పూర్తి చేయక ఎలాంటి అభివృద్ధి లేక 25 ఎకరాల స్థలంలో నిర్మాణం చేసి పదివేల మందికి జీవన ఉపాధిగా ఉండాల్సిన లెదర్ పార్కును అభివృద్ధి చేయక పోవడం వలన ఆ యొక్క స్థలం కబ్జాకు గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి లెదర్ పార్క్ ని తొందరగా నిర్మాణం పూర్తి చేసి స్థానికంగా ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు మరియు మందమరి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికులు వాణిజ్య వ్యాపారం చేసుకునేవారు గత 40 సంవత్సరాల నుండి స్థానికంగా జీవనం సాగిస్తున్నారు సింగరేణిలో గల అన్ని ఏరియాలకు పట్టాలు మంజూరు చేశారు కానీ మందమరి మున్సిపాలిటీలో మాత్రం ఏ ఒక్కరికి పట్టాలు ఇవ్వలేదు కాబట్టి అర్హులైన వారందరికీ ఇళ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు క్యాతనపల్లి బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ ఠాగూర్ ధన్ సింగ్ మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఉన్న నీటి సమస్య డ్రైనేజీ సమస్యలతో పాటు ఇండ్ల పట్టాల కోసం డి డి లు కట్టినటువంటి కార్మికులకు, ప్రజలకు, మిగిలిన ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరారు. అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులందరికీ కూడా 20,000 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించేలా చూడాలని ప్రభుత్వ దృష్టికి యొక్క విషయాన్ని తీసుకొని వెళ్లాలని ఎమ్మార్వో ని కోరారు



గతంలో మందమరి మండల పరిధిలోని పామాయిల్ ఫ్యాక్టరీని శంకుస్థాపన చేశారు కానీ అది ఇప్పటివరకు కూడా తెరుచుకోలేదు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పందించి వెంటనే పామాయిల్ ఫ్యాక్టరీని తెరిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి క్యా తాన్ పల్లి అధ్యక్షుడు ఠాకూర్ ధన్ సింగ్ బీజేపీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్,మందమర్రి రూరల్ అధ్యక్షుడు జనార్ధన్, సీనియర్ నాయకులు అరుముళ్ల పోశం,సంజీవ్ రావు, ది వి దీక్షితులు,మల్యాల రాజమల్లు, బంగారి వేణుగోపాల్, రొడ్డ మోహన్, ప్రధాన కార్యదర్శులు కళాధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డం రాజేశ్వరరావు గడ్డం సంపత్ వైద్య శ్రీనివాస్ కూస్నత్ సంతోష్ రామ్, రామ్ కిషోర్ పిట్టల రమేష్ మేకల మల్లేష్ బద్రి సతీష్ లక్ష్మణ్ లక్ష్మణ్ ఠాకూర్ సంతోష్ సింగ్ ఉర్సు నర్సయ్య మహిళా నాయకురాళ్లు, ప్రియాంక, రజిత, సంధ్యారాణి, రజిత, రమ్య, సత్యం భాయి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను తీర్చడంలో విఫలమైన నర్సాపూర్ ఎమ్మెల్యే.

తీవ్రస్థాయిలో మండిపడ్డ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 25: మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన తాను ముందుండి పరిష్కరిస్తానని, అన్ని విధాలుగా అండదండలుగా ఉంటానని చెప్పిన నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత రెడ్డి సమస్య ఉందని రైతులు సహకార సంఘం కార్యాలయానికి వస్తే పరిష్కరించాల్సింది.పోయి వారిని రెచ్చగొట్టి శివంపేట మండల ప్రాథమిక సహకార సంఘం వ్యవసాయ కార్యాలయం రోడ్డుపైన కూర్చుంటారా? ఏదైనా సమస్య ఉంటే పరిష్కరిస్తారని కదా మీకు ఓట్లు వేసింది? ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించాల్సింది పోయి రైతులను మీ రాజకీయ స్వలాభం కోసం రెచ్చగొట్టి రోడ్డుపైన కూర్చొని ప్రజలను ఇబ్బంది పెడతారా? ఇది



ఎంతవరకు సమంజసం. మీకు చేతకాకపోతే రాజీనామా చేయండి మీకు ఓట్లు వేసిన పాపానికి మేమే మా సమస్యను పరిష్కరించుకుంటాం.ఎమ్మెల్యే గారు దయచేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేసి సమస్యలను పరిష్కరించే బాధ్యత మీ పైన ఉందని గ్రహించండి. రైతులకు న్యాయం చేయాలని చిత్తశుద్ధి మీకు ఉంటే బాధ్యతగల శాసన సభ్యురాలుగా వ్యవహరించి సమస్య పరిష్కారానికి సహకరించండి. అంతేగాని అమాయకులైన ప్రజలతో, రైతులను మీ రాజకీయ స్వలాభం కోసం బలి చేయకండి. శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారాల గణేష్ పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ములకనపల్లి ప్రజా సమస్యలపై సిపిఎం సర్వే

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ములకనపల్లి గ్రామంలోని ప్రజా సమస్యలపై సర్వే కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశి



కృష్ణ మాట్లాడుతూ ములకనపల్లి గ్రామంలో రెవిన్యూ పరిధిలో ఒకటి నుంచి 14 వరకు గల సర్వే నెంబర్లుకు పట్టాలు వచ్చాయి కానీ సర్వేనెంబర్ 2లో 350 నుంచి 400 ఎకరాలు ఒకే నెంబర్ మీద భూమి ఉంది. అక్కడ సుమారుగా 50 మందికి పైగా రైతులు సాగులో ఉన్నారు. కానీ వారికి పట్టాలు రావడం లేదు. రెండు సర్వే నెంబరు ఆన్లైన్లో చూపెట్టడం లేదు ఇది రెవెన్యూ,ఫారెస్ట్ బ్లాక్ లిస్టులో ఉంది . కనుక ఈ సమస్యను వెంటనే పరిష్కరించి ఆ భూమిని ఆన్లైన్లో కనిపించే విధంగా నమోదు చేపించి వారికి పట్టాలు వచ్చే విధంగా చేయాలని ఆయన కోరారు. పట్టాలు లేకపోవడం వల్ల ఎటువంటి బ్యాంకు లోన్లు కి కానీ పథకాలు కానీ అర్హులు కాకుండా ఉండిపోతున్నారని అన్నారు. అదే సమయంలో మిషన్ భగీరథ పైపులైను సగం వరకే వేసి ఆపేసారని దాని పూర్తి చేయాలని కోరారు. పంచాయతీ ట్యాంకు క్లీన్ చేయకపోవడం వల్ల బోరింగ్ నీరు పట్టుకెళ్ళి తాగుతున్నారని వెంటనే ట్యాంకును క్లీన్ చేయించాలని కోరారు. అలాగే వీధిలైట్లు అన్ని వెలిగే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోయం వీర్రాజు, పాయం హరిబాబు, ప్రవీణు, బాబురావు, పరిసక లక్ష్మయ్య, కోండ్రు దుర్గారావు, కాక వీరస్వామి,సున్నం కన్నయ్య, కొండ్రు ముత్తయ్యతదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ ఏడీఏ ఏసీబీ వలలో

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 25 /భద్రాద్రి కొత్తగూడెం లంచం తీసుకుంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ) యు. నరసింహారావు ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. విద్యానగర్‌లోని తన కార్యాలయంలో ఓ ఫర్టిలైజర్ షాప్ యజమాని నుండి రూ. 25,000




లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ అతడిని అరెస్ట్ చేశారు.ఈ కేసు వివరాలను వెల్లడిస్తూ డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ, లక్ష్మీదేవిపల్లి మండలం బంగారు చిలక గ్రామంలోని ఒక ఫర్టిలైజర్ షాపు యజమానిని ఏడీఏ నరసింహారావు యూరియా అమ్మకాలకు సంబంధించి పేపర్లు సరిగా లేవంటూ బెదిరించారని తెలిపారు. లైసెన్స్ రద్దు చేస్తానని భయపెట్టి, మొదట రూ. 50,000 డిమాండ్ చేశారని, చివరకు రూ. 25,000కు ఒప్పందం కుదుర్చుకున్నారని చెప్పారు.లంచం ఇవ్వడం ఇష్టం లేని షాపు యజమాని ఏసీబీని ఆశ్రయించగా, ఆడియో రికార్డులతో పాటు పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటున్న సమయంలో నరసింహారావును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడమే కాకుండా, కలర్ టెస్టింగ్‌లో కూడా అతను దొరికినట్లు డీఎస్పీ రమేష్ తెలిపారు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.



# చిరు ఉద్యోగులకు కిచ్చెన్న భరోసా

చిరు ఉద్యోగుల గోడును ఆలకించిన కేఎల్‌ఆర్ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు కిచ్చెన్న భరోసా (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగష్టు 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డిని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ మహిళా ఉద్యోగులు కలిసి తమ సమస్యలు వివరించారు.గత ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా,ఉద్యోగాల నుండి తొలగిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారని వారు గోడు వెళ్లబోసుకున్నారు.వెంటనే స్పందించిన కిచ్చెన్న మున్సిపల్ కమిషనర్ నాగమణితో ఫోన్‌లో మాట్లాడి,మహిళా ఉద్యోగులకు జీతాలు చెల్లించడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దీనిపై తక్షణం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ విధానంలో సంవత్సరాలుగా సేవలందిస్తున్న చిరు ఉద్యోగులను తొలగించకుండా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జెల్లా వెంకటేశం మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డిప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం కోయలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,సంత్ కబీర్ జాతి అవార్డు గ్రహీత,చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు స్వర్గీయ జెల్లా వెంకటేశంలి మరణం చాలా బాధాకరమని,గ్రామ అభివృద్ధి కోసం,కాంగ్రెస్ పార్టీ కోసం ఎనలేని కృషి చేశారని, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మరియు చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి అన్నారు.ఆయన సోమవారం రోజు కొయ్యలగూడెం లోని రీక్కల సత్తిరెడ్డి గార్డెన్లో జరిగిన “”దశదిన” “కార్యక్రమంలో పాల్గొని జెల్లావెంకటేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు,వారి సతీమణి మాజీ ఎంపిటిసి జిల్లా ఈశ్వరమ్మ,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,వెంకటేశం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లం బావి మాజీ సర్పంచ్ గుర్రం కొండల్, మాజీ ఎంపిటిసి కంది భూపాల్ రెడ్డి,మండల నాయకులు మాచర్ల సంతోష్ కుమార్,నాయకులు గడ్డం జయశంకర్,గుర్రం రాఘవేందర్,తోర్పునూరి లింగ స్వామి,పొట్టబతిని పురుషోత్తం,గంజి కృష్ణ, ఎర్రగుంట నరసింహ ,గుర్రం సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

వినాయక మండపాలు ఏర్పాటు చేయువారు ప్రతి గణేషుని వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి. కుల్కచర్ల ఎస్ఐ. రమేష్ కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఉమ్మడి కుల్కచర్ల మరియు చౌడపూర్ మండలాలకు సంబంధించి పీస్ మీటింగ్ కుల్కచర్ల ఎస్సై.రమేష్ ఆధ్వర్యంలో విజయ్ చంద్ర ఫంక్షన్ లో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి, విద్యాధికారి హబీబ్ అహ్మద్, చౌడాపూర్ డీటీ సిమ్రాన్,వివిధ పార్టీల ముఖ్య నాయకులు,యువజన సంఘాల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై.రమేష్ మాట్లాడుతూ మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరపాలని,కుల మతాలకు అతీతంగా శాంతియుతంగా భక్తి భావంతో నిర్వహించుకోవాలని సూచించారు. కరెంటు విషయంలో వినాయక నిమర్జనం చేసేటప్పుడు చిన్నపిల్లలు ట్రాక్టర్లు,ఎక్కేటప్పుడు జాగ్రత్త వహించాలి.గ్రామాలలో గణేష్ ఐదొల్స్ సంబంధించిన సమాచారంను లింక్ లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల మత పెద్దలు మరియు డీసీసీ ఉపాధ్యక్షులు భీమిరెడ్డి,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,మాజీ ఎంపీపీ పడమటి అంజయ్య గౌడ్,బిజెపి మండల అధ్యక్షులు వెంకటేష్,కాటన్ పల్లి అంజయ్య, గాదె మైపాల్,మరియు యువజన సంఘాల ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్లగొండ జిల్లా ప్రతినిధి/షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:25 ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యతనివ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులను సమర్పిస్తారని, అధికారులు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఒకవేళ సమస్య పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను ఫిర్యాదు దారుకు తెలియజేయాలని చెప్పారు. ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించడం వల్ల ఫిర్యాదుదారులకు మేలు జరుగుతుందని అన్నారు.జిల్లా స్థాయిలో పరిష్కారం కాని వాటిని పై స్థాయికి పంపించాలని, ఆ విషయాన్ని ఫిర్యాదుదారుకు తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను కూడా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎక్కడ జాప్యం చేయొద్దని, జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇదే వరవడిని కొనసాగించాలని చెప్పారు.

## రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి

మండల వ్యవసాయ అధికారి నరేందర్ గండీడ్ ఆగస్టు 25 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలోని గండీడ్ గ్రామం పరిధిలో రైతు రామయ్య వరి పొలంలో నానో యూరియా వల్ల కలిగే ప్రయోజనాలను మండల వ్యవసాయ అధికారి నరేందర్ మాట్లాడుతూ.ఇది అన్ని పంటలకు ఉపయోగపడుతుంది.సురక్షితమైన మరియు పర్యావరణ అనుకూలమైన స్థిరమైన వ్యవసాయానికి ఉపయోగపడుతుంది .దిగుబడిని ప్రభావితం చేయకుండా యూరియా మరియు ఇతర నత్రజని కలిగిన యూరియాను ఆదా చేస్తుంది.పర్యావరణ కాలుష్యం సమస్య నుండి విముక్తి, అంటే నేల, గాలి మరియు నీటి నాణ్యతను మెరుగుపరచడంతోపాటు దాని ఎరువుల వినియోగ సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది.పంట ఉత్పత్తి పెరుగుదల నాణ్యత కూడా పెరుగుతుంది.ఎరువుల యొక్క రవాణా మరియు నిల్వ ఖర్చులు తగ్గుతాయి మరియు రవాణా సులభం అవుతుందని తెలిపారు.అదే విధంగా రైతు కటికె మల్లోజి వరి పంట సాగును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరేందర్ సూచనలు చేశారు. ప్రస్తుతం వరి పంట పిలక దశలో ఉన్నందున కాండం తొలుచు పురుగు ఆశించి నష్ట పరుస్తు%శీ%ది కావున సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పొలంలో పంటకు ఎక్కువగా యూరియా వాడడం వల్ల పురుగులు లేదా తెగుళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వరి పంట సాగులో పిలక దశలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్బోఫూరాన్ 3జి గుళికలను లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి 8కిలోలు, లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0,4జి గుళికలు 4 కిలోలు పలుచగా నీటిని కట్టి వేయాలి. ఎకరానికి 3 లింగాకర్షక బుట్టలను అమర్చి వారానికి బుట్టకు 25 లేదా అంతకు మించి మగ రెక్కలు పురుగులు పడినట్లైతే పురుగు మందులు పిచికారి చేయాలి. మాస్ ట్రాపింగ్ పద్ధతి ప్రకారం ఎకరానికి 8 లింగాకర్షక బుట్టలను అమర్చటం ద్వారా ఈ పురుగును నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో. పి ఎ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారి సమత, రైతులు, వెంకటయ్య మరియు పరశురాములు తదితరులు పాల్గొన్నారు







## ఆశా కార్యకర్తలకు పీక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని,

భద్రత కల్పించాలని, ఆరోగ్య బీమా పథకం అమలు చేయాలని,పని వత్తిడి తగ్గించాలని రిటైర్డ్ మెంట్ బెన్ఫిట్ అమలు చేయాలని..కామారెడ్డి కలెక్టరేట్ ముందు ఆశా వర్కర్ల ధర్నా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం ఆగదు లి కందూరి చంద్రశేఖర్‌సీఐటీయూ జిల్లా అధ్యక్షులులికామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా కార్యకర్తలకు ఇచ్చిన 18 వేల పీక్స్డ్ వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...పారితోషికం పేరుతో కేంద్రం ప్రభుత్వం తెచ్చిన స్కీమ్ వర్కర్లలో ఆశా వర్కర్లు ఆరోగ్య కేంద్రాలలో పని చేసే ఇతర ఉద్యోగులకన్న ఎక్కువగా పని చేస్తున్నారని, ఉదయం ఆరుగంటల నుండి రాత్రి పడుకునే వరకు ఎప్పుడు ఎవ్వరికీ ఏ ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు ముందుగా ఆశా వర్కర్లు ముందు ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు... గ్రామాలలో టిబి సర్వేలు, కుటుంబ సర్వేలు, డెంగీ కేసులు నమోదు, పెండ్లి అయ్యిన దగ్గర నుంచి టార్గెటెడ్ గా మొదటి రోజు నుంచి గర్భ నిర్ధారణ వివరాలు మండల



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులకు సమాచారం అందించాల్సిన పరిస్థితి ఉందని అన్నారు..కరోనా కష్ట కాలం లో ఆశా వర్కర్లు చేసిన సర్వీస్ కు అదనపు పారితోషికం ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వలేదన్నారు....చాలి చాలని పారితోషికం తో కుటుంబాలు గడవక అప్పులు పాలు అవుతున్న ఆశా వర్కర్లు సుగర్, బీపీలు వచ్చి చనిపోయిన సందర్భాలు ఉన్నాయని అని ఆయన అన్నారు..ప్రతీ ఆశ వర్కర్ల కు పీక్స్డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని, సవంత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, చనిపోయిన వారికి మట్టి ఖర్చుల కింద ఏభై వేలు ఇవ్వాలని, అర్హులైన వారికి ఎన్ ఏం లుగా అవకాశం కల్పించాలని, రిటైర్డ్ మెంట్ బెన్ఫిట్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన వారికి ఆసరా పింఛన్లు ఇవ్వాలని, నిరుపేదలైనా ఆశా వర్కర్లకు ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని వారు డిమాండ్ చేశారు..ఈ నెల చివరి నాటికి ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం కాక పోతే సెప్టెంబర్ ఒకటవ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉంటుందని జిల్లా లో ప్రతి ఒక్క ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని నెమ్మది పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇందిరా కార్యదర్శి రాజశ్రీ జిల్లా నాయకులు రవీందర్ మమత పద్మ మంజుల అనిత కృష్ణవేణి నాశ్రీన్ విజయ ప్రమీల శశికళ నాగమణి శారద సిద్ధవ శాంత లావణ్య లలిత గంగమణి పల్లవి మణెమ్మ సవిత శోభ కామేశ్వరి నాగరాణి మమత తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ తెలుగుతేజం, తెలుగు భాషా సేవ పురస్కారానికి పోతుగంటి వీరాచారి ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు25) సూర్యాపేట: పట్టణానికి చెందిన కవి, రచయిత, సామాజిక కార్యకర్త, శ్రీ శ్రీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు కవి రత్న డా. పోతుగంటి వీరాచారిని అంతర్జాతీయ తెలుగు తేజం-తెలుగు భాషా సేవ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. పోతుగంటి వీరాచారి తెలుగు భాష, తెలుగు సంస్కృతి, తెలుగు వైభవం, తెలుగు సాహిత్యం తెలుగు కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా సాహిత్య, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలలో, సాహిత్యరంగంలో విశేష కృషిగాను శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 31 ఆదివారం ఆంధ్ర ప్రదేశ్ లోని పల్నాడు జిల్లా నరసరావుపేటలో భువనచంద్ర టౌన్ హాల్ వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతిని పురస్కరించుకొని జరిగే వేడుకలో ప్రముఖుల సమక్షంలో అవార్డును అందుకోనున్నారు.ఈ సందర్భంగా సాహితీవేత్త పోతుగంటి వీరాచారి మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ గ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ కార్యదర్శి పార్థసారధి, జాతీయ అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణం మరియు పల్నాడు జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. వీరా చారిని సాహితి మిత్రులు, అభినందనలు తెలియజేశారు.






## ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలి: లివేల్పుల స్వామి యాదవ్

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం లేని గెజిటెడ్ హెూదా ను 24 సంవత్సరాల సర్వీసు పూర్తయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. ఆలూర్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మండలోజు ఉదయ్ భాస్కర్ ఉద్యోగ విరమణ మహెూత్సవ సందర్భంగా ఆయనను ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, చిలుక మర్రి మురళీ మనోహర చారీ, జె గంగనర్సయ్య, యం, బన్న, మోర నరహరి, గాజుల శ్రీనివాస్, తిరుమల మల్లేష్ లు ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఆయన ఉపాధ్యాయ జీవితంలో చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని కోరారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం 26 ఆగస్ట్ 2025



## ఐపిఎల్ ఆధ్వర్యంలో అదనపుపబ్లిక్‌ప్రాసిక్యూటర్

నాతి సవీందర్ కుమార్ కు ఘన సన్మానం ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు25) సూర్యాపేట:భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 15న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వేడుకలలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా ఒకటో అదనపు కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ న్యాయ విభాగంలో(ప్రాసిక్యూషన్) అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జిల్లా అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తొగిటి మురళి మాట్లాడుతూ పలు కేసులలో నిష్పక్షపాతంగా బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా చేసిన సేవలను గుర్తిస్తూ ప్రశంసాపత్రం రావడం అభినందనీయమన్నారు.అనంతరం అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు నిరంతరం విద్యార్థులా కొత్త విషయాలను నేర్చుకోవడం ద్వారానే ప్రత్యేక గుర్తింపు వస్తుందని అన్నారు. న్యాయవాదులు న్యాయశాస్త్రంలోని అన్ని చట్టాలు అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే సమాజానికి, దేశానికి దిక్సూచిగా ఉంటారని తెలిపారు.తాను అందించిన సేవలను గుర్తించడంతో మరింతగా బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, సీనియర్ న్యాయవాదులు విద్యాసాగర్, ఇబ్రహీం, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు బొల్లెద్దు వెంకటరత్నం, ప్రవీణ్ కుమార్, న్యాయవాదులు పంతంగి కృష్ణ, డి.కిషోర్, అనంతుల సందీప్, తరుణ్ యాదవ్, శ్రీనివాస్, మహిళా న్యాయవాదులు సుజాత, సరిత, శశిరేఖ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి,బెల్టు షాపులతో "సుందర్ 'నగర్

మత్తులో జోగుతున్న యువకులు........సామాజిక కార్యకర్త ఆకారపు సైదులునల్లగొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:25 యువత మంచి మార్గంలో నడిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలిమిర్యాలగూడ పట్టణంలో పేరుకే సుందర్ నగర్ కాలనీ అని, ఆ కాలనీలో నిత్యం గంజాయి, మద్యం బెల్టు షాపులతో కళకళలాడుతున్నాయనీ వాటిపై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు డిమాండ్ చేశారు. సోమవారం



ఆయన కాలనీ వాసులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. వార్డు లో జనాభా సుమారు 2500 ఉంటే అక్రమంగా బెల్టు షాపులు 23 ఉన్నాయని ఈ షాపులు నిత్యం తెరుచుకొని ఉంటాయని తెలిపారు.దీనికి తోడు గంజాయి విచ్చలవిడిగా దొరుకుతుందని దాని ఫలితంగా మగవాళ్ళు, యువకులు నిత్యం మత్తులో జోగుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మత్తులో యువకులు రాత్రివేళ కాలనీకి వచ్చే, పోయే వారి దగ్గర దౌర్జన్యంగా వసూలు చేస్తూ హంగామా సృష్టిస్తున్నారని ఆరోపించారు. అసాంఘిక కార్యక్రమాలకు కాలనీ నిలయంగా మారిందని, కొందరు పోకిరీలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. సుందర్ నగర్ కాలనీ అతి సమీపంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ ఉన్నాయని అయిన వీరి ఆగడాలు అరికట్టలేక పోతున్నారన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి బెల్టు షాపులు, గంజాయి మత్తు పదార్థాలు అరికట్టాలన్నారు. సుందనగర్ కాలనీ యువకుల జీవితాలు నాశనం కాకుండా కాలనీ యువత మంచి మార్గంలో నడిపించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. పోలీసులు సుందర్ నగర్ కాలనీలో ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ సమావేశంలో పెరుమాండ్ల కుమారి, లక్ష్మమ్మ, బొంగరాల వెంకటయ్య ,మల్లయ్య, కొండల్, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.



## జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడల్లో సత్తాచాటిన సాల్విడ్ విద్యార్థులు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన 69వ,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పరిగి జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాల్విడ్ విద్యార్థులు బాలికల విభాగంలో వరుసగా మూడోసారి సత్తా చాటడం జరిగింది.ఈ సంవత్సరం అండర్ 14 బాలికలు విభాగంలో రన్నెర్స్ గా మరియు అండర్ 17 బాలికల విభాగంలో విన్నర్స్ విజేతలుగా నిలవడం జరిగింది. సాల్విడ్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీల్లో ఎంపిక అయ్యారు. విద్యార్థుల్ని ప్రోత్సహించిన సాల్వీడు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కేశవులును,విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు కె. రామచందర్,ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వయం ప్రకాష్,తులసి నాయక్,డి. వెంకటేష్,రమేష్ కుమార్,ప్రసాద్, సంతోష ఉన్నారు.



## నిరు పేదలకు వరంగా ఇందిరమ్మ ఇండ్లు. జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:25:: మద్దూరు న్యూస్::నిరుపేదల ఇంటి కలను నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, జనగామ డీసీసీ అధ్యక్షులు "కొమ్మూరి ప్రతాప్ రెడ్డి" ఆదేశానుసారం, సోమవారం నాడు సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, నర్సాయపల్లి గ్రామంలో, మద్దూరు మండల పీఏసిఎస్ మాజీ చైర్మన్ "కామెడీ రమేష్ రెడ్డి", మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులైన ముస్తాల ఎల్లవ్వ, ముస్తాల నవీన్ లతో కలిసి భూమి పూజ చేయడం జరిగింది, ఈ సందర్భంగా కామెడీ రమేష్ రెడ్డి మాట్లాడుతు, లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ సకాలంలో ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం పొందాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తు, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మరియు లబ్ధిదారులు మాట్లాడుతు, నిరుపేదల దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గట్టు బాల నరసయ్య, తోడేంగల భాస్కర్, రామ్ రెడ్డి, పంగ సిద్దులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మరియు లబ్ధిదారులు ముస్తాల ఎల్లమ్మ, బాబు, ప్రవీణ్, నవీన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శివ నరసింహన్ జన్మదినోత్సవ వేడుకలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కేరళ జ్యోతిష్య నిపుణులు మలయాళం భగవతి పీఠం వ్యవస్థాపకులు శ్రీ శివ నరసింహన్ తంత్రి పుట్టిన రోజు వేడుకలు ఆత్మీయులు భక్తులు శిష్యుల నడుమ రంగ రంగ వైభవంగా జరిగాయి. ఆయన జన్మదినోత్సవ సందర్భంగా ముందుగా ఉదయాన్నే నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బీదలకు అన్నదాన కార్యక్రమం చేసి సమీపంలోని దేవాలయంలో పూజా కార్యక్రమాలు ముగించుకొని ఉప్పల్ బాగాయత్ లో జన్మదినోత్సవ వేదిక ప్రాంతంలో అట్టహాసంగా జరిగిన పుట్టినరోజు కార్యక్రమాలు ఈ కార్యక్రమానికి ఇతర రాష్ట్రాల నుండి ఎంతోమంది అయిన అభిమానులు విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలిపి సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గురువులు తల్లిదండ్రులు చూపిన మార్గంలో సామాజిక ఆధ్యాత్మిక సేవలు చేస్తూ నలుగురికి సహాయపడుతూ దేవుడి ఆశీర్వాదంతో ఇంకా ఎన్నో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేయాలని కోరుకుంటాను అన్నారు అలాగే నా పుట్టినరోజు వేడుకలు నా ఆత్మీయులు పలు రాష్ట్రాల నుంచి వచ్చి వీళ్ళందరీ నడుమ చేసుకోవడం ఎంతో సంతోషం గా ఉందని పేర్కొన్నారు ఈ పుట్టినరోజు కార్యక్రమంలో పలు రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి గురు స్వాములు భక్తులు ఆత్మీయులు పాల్గొన్నారు




## పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి..

జిన్నారం సిఐ నయీముద్దీన్,హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు 25//వినాయక చవితి,మిలాద్ ఉన్ నబీ పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని జిన్నారం సిఐ నయీముద్దీన్, హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం హత్నూర పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మతపెద్దలు,వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐ,ఎస్సై లు మాట్లాడుతూ,పండుగలను శాంతి యుత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.మండపాల దగ్గర తగిన జాగ్రత్తలు వహించాలని సూచించారు.కులమతాలకు అతీతంగా పండుగలను శాంతి యుతంగా జరుపుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మత పెద్దలు,ఆయా పార్టీల నాయకులు,యువ జన సంఘాల నాయకులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మి గణపతి కిరాణం జనరల్ స్టోర్ ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం పారిశ్రామికంగా ఆర్థికంగా ఎదుగుతున్న చౌటుప్పల్ పట్టణంలో ప్రజలకు నాణ్యమైన నిత్యవసర సరుకులు అందించేందుకు కిరాణం, డ్రై ఫ్రూట్స్,కాస్మెటిక్స్, రైస్ మొదలైనవి సరసమైన ధరలకు అందించే విధంగా శ్రీ లక్ష్మీ గణపతి



కిరాణం మరియు జనరల్ స్టోర్ ను భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీ బూర నరసయ్య గౌడ్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో షాపు యజమానులు వనం ధనుజయ్య హరికృష్ణ దూడల బిక్ష గౌడ్ రమణగోని శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు శాగా చెంద్ర శేఖర్ రెడ్డి మాజీ వైకెచైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్ పోలోజు శ్రీధర్ బాబు బాల్యం వెంకట చలపతి గుజ్జుల సురేందర్ రెడ్డీ బత్తుల జంగయ్య గౌడ్ దాసోజు బిక్షమాచారి.ఉడుగు యాదయ్యగౌడ్ మరియు మండల అధ్యక్షులు కైరం కొండా అశోక్ మునిసిపలిటి అధ్యక్షులు కడారి కల్పన ఐలయ ఉడుగు వెంకటేశం గౌడ్ మార్కొండేయ దేవాలయం అధ్యక్షులు గోశిక నరసింహం ధర్మకర్త బడుగు శ్రీరాములు ఉడుగు మల్లేశం గుర్రం నర్సీమ్మ అనమోని గోవింద్ దిండు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## డాక్టరేట్ సాధించిన పబ్బు దేవేందర్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెం లో "సెకండరీ గ్రేడ్ టీచర్" ఎస్జిటి గా పనిచేస్తున్నటువంటి పబ్బు దేవేందర్ గౌడ్ ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ లో "వెనకబడిన తరగతులలో రాజకీయ అవగాహన, భాగస్వామ్యం, గౌడ సమాజంపై కేస్ స్టడీ" అనే అంశం పై పిఎచ్.డి పూర్తి చేసి డాక్టరేట్ సాధించినారు. సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి సభాధ్యక్షులు, ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న దేవేందర్ నిజంగా పిహెచ్డి సంపాదించడం అనేది మన అందరి అదృష్టంగా భావిస్తున్నాను.విద్యార్థులు కూడా చాలా కష్టపడి దేవేందర్ సార్ ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదవాలని అన్నారు.డాక్టరేట్ సాధించిన దేవేందర్ మాట్లాడుతూ తాను ఎంత కష్టపడ్డాడు ఈ కార్యక్రమంలో తెలిపారు.శ్రీ చలమల్ల వెంకటేశ్వర్లు గైడ్ ఆధ్వర్యంలో వెనుకబడిన తరగతుల లో రాజకీయం లో అవగాహన భాగస్వామ్యం సమాచారం కొరకు ప్రముఖ రాజకీయ వేత్తలను కలిసి వారి అనుభవాలను క్రోడీకరించాను. దీంట్లో భాగంగా బీసీ కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు ని, ఉన్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ని, తెలంగాణ గీత కార్మిక ఫెడరేషన్ పల్లె రవికుమార్ ని, అమ్మాల నారాయణ గౌడ్ మొదలగు గొప్పవాళ్ళని గ కలిసి నేను ఈ రీసెర్చ్ చేయడం జరిగినది. దీని కొరకు ఒక ఐదు సంవత్సరాలు చాలా కష్టాలు, కన్నీళ్లు భరించి పరిశోధన చేసినాను.చదవాలనే ఒక ఆలోచన గట్టిగా ఉంది కాబట్టి, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈరోజు పిఎచ్ డి సాధించినందుకు ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి,అరుణ, పురుషోత్తమా చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని సన్మానించారు.

## బిందెశ్వర్ ప్రసాద్ మండల్ స్ఫూర్తితో సత్యాగ్రహం,

– బిసి సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి, ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ రామచంద్రపురం ఆగస్టు 25,బిసి ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా బీసీ సత్యాగ్రహ దీక్ష ఎంతో విజయవంతంగా జరిగింది. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు చట్టపరంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.సత్యాగ్రహ దీక్షలో ఆర్ కృష్ణయ్య , జాతీయ ఉపాధ్యక్షులు సత్యం , తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ మధుసూదనాచారి , తెలంగాణ





రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు,ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం సీనియర్ బిజెపి నాయకులు కంజర్ల కృష్ణమూర్తి గారు, మల్లేపల్లి గ్రామ వాస్తవ్యులైన సిరిగిరి కృష్ణమూర్తి, బీసీ సంఘాల కార్యకర్తలు, పెద్ద ఎత్తున బీసీలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అభివృద్ధి విషయంలో బిజెపి, బీఆర్ఎస్ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమ మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల సోమవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆయన నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధిపై టిఆర్ఎస్ బిజెపి నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమ అని నిలదీసినారురాబోయే ఎన్నికల్లో కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హైదరాబాద్ కు సరి సమానంగా నిలబెడతానని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని లేనటువంటి 400 మెగావాట్ల సబ్ స్టేషన్, మంచిర్యాల 220 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను, లక్షెట్టిపేట్ లో,130 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను, నస్పూర్ లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయని అన్నారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే నాపై కొందరు నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని ఘాటుగా విమర్శించారు. బతుకమ్మ కానుకగా మహిళలకు శ్రీ శక్తి భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు..మంచిర్యాల పట్టణంలో శిథిలా వ్యవస్థలో ఉన్న బాయ్స్ హై స్కూల్, గర్ల్స్ హై స్కూల్ భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మిస్తామని అన్నారు. జిల్లాకు త్వరలోనే నవోదయ హై స్కూల్ మంజూరు అవుతుందని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.హాజీపూర్ మండలంలోని ముల్కల వద్ద నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ హబ్ ద్వారా రెండు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.వచ్చే వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించి మున్సిపాలిటీ ద్వారా త్రాగునీరు, సానిటేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరారు.నాకు గత 20 రోజు అనారోగ్యానికి గురి కావడం జరిగింది.నేను ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకురాలకు, కార్యకర్తలకు , అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ:



ఎన్.ఆర్.ఐ సహకారంతో నిర్వహణ,సత్తుపల్లి ఆగష్టు 25,ప్రజా గొంతుక న్యూస్:నిరుపేదలకు చేయూత ఒక ఉన్నతమైన ఆలోచన, అధికారుల మనోభావం.ఇకపై సేవా కార్యక్రమాలకు కేరాఫ్ గా మారనున్న తల్లాడ ప్రెస్ క్లబ్. అధ్యక్షులు గుడిపల్లి నారాయణ వెల్లడి,తల్లాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన సోమవారం తల్లాడ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణి కార్యక్రమం క్లబ్ గౌరవ సలహాదారు మునుకూరి అప్పిరెడ్డి కుమార్తె,అల్లుడు (ఎన్ఆర్ఐ )ల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, తల్లాడ ట్రైనీ ఎస్ఐ బానోతు వెంకటేష్, మరియు ఈవో కృష్ణారావు లు కార్యక్రమానికి హాజరై నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.తొలుత ప్రెస్ క్లబ్ సభ్యుల వివరాలతో కూడిన బ్రోచర్ ను అధికారులు క్లబ్ అధ్యక్షులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని.ఈ రోజుల్లో ఎదుటి వ్యక్తికి సహాయం చేయాలి అనే భావన కలగడం ఇది ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరగటం ఎంతో విశిష్టమైనదని వారు అభిప్రాయపడ్డారు.అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిపల్లి నారాయణ మాట్లాడుతూ ఎన్.ఆర్.ఐ దాతల సహకారంతో ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని క్లబ్ చేతుల మీదగా చేయటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఇలాగే అందరం కలిసి ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, ఈరోజు దాదాపు 150 కి పైగా దుప్పట్లు పంపిణీ చేయడం నాకెంతో సంతృప్తినిచ్చిందని సహకరించిన దాతలకు,ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు నా మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రానున్న రోజుల్లో తల్లాడ ప్రెస్ క్లబ్ సేవా కార్యక్రమాలకు కేరాఫ్ గా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం అధికారులను క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దుగ్గదేవర అజయ్ కుమార్,షేక్ ముస్తఫా,గౌరవ సలహాదారు ముకునూరి అప్పిరెడ్డి,ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు, ఉపాధ్యక్షులు గురజాల నారాయణరావు,ఉపాధ్యక్షులు షేక్ మేహరాజ్,సహాయ కార్యదర్శి రుద్రాక్ష నరసింహచారి,సహాయ కార్యదర్శి అద్దంకి సురేష్, ప్రచార కార్యదర్శి గొడ్ల శ్రీనివాసరావు,కోశాధికారి గొల్లమందల నాగబాబు,ఉప కోశాధికారి మేడి రాంబాబు,క్లబ్ సభ్యులు శిలం కరుణాకర్ రెడ్డి,మేడి యాకూబ్,తేలూరి చిన్న ఏసు,అద్దంకి ప్రసాద్, గుమ్మా నరేష్,షేక్ సైదా, మేడి బసవయ్య,పున్నం శ్రీనివాసరావు,ఇస్నేపల్లి బాబురావు,ఎన్ వెంకటకృష్ణ,తాళ్ల కరుణాకర్,తోట నవీన్,పూల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ వద్ద కదం తొక్కిన ఆశ వర్కర్లు





జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 25. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ ఆశా వర్కర్లు పని చేయడం లేదని, పారితోషికాలు తగ్గించాలనే వ్యతిరేక విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి. పారితోషికాలు తగ్గించకుండా యదావిధిగా మొత్తం గతంలో చెల్లించినట్లు సకాలంలో చెల్లించాలి. కేంద్రం పెంచిన పారితోషికాల చెల్లింపు, పిక్సిడ్ నేతనం రూ. 18,000/-లు, ఇతర పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ జిల్లా అధ్యక్షురాలు ఆత్మకురి లతా అన్నారు రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశ వర్కర్లు అనేక సంవత్సరాల నుండి సమస్యలతో సతమతమౌతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం రూ.16,000/-లు, ఇతర డిమాండ్స్ తొందరగా పరిష్కారం చేయాలని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. ఇలాంటి సమయంలో ఆశాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైందిగా లేదు. 20 సం?రాల నుండి ఎన్హెచ్ఎం స్కీమ్లో భాగంగా కాలు రాష్ట్రంలో పని చేస్తున్నారు. పారితోషికం ఉన్నవి, లేనివి అన్ని పసులు ఆశాలు చేస్తున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సబూ సెంటర్ డ్యూటీలు, సర్వేలు తదితర అనేక పనులు చేస్తున్నారు. పని భారం అనేక రెట్లు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. ఇంత పనిచేస్తున్న ఆశాలను సరిగా పని చేయడం లేదని, పని తగ్గిందని, పారితోషికాలు తగ్గిస్తామని ప్రభుత్వం ఆలోచించడం అన్యాయం. ఈ విధానాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి, పారితోషికాలు తగ్గించకుండా మొత్తం యదావిధిగా ప్రతినెల చివరి నాటికి అకౌంట్లో వేయాలని కోరుతున్నాము.తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/- లు, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారు. సమ్మె సందర్భంగా ఆనాటి ఉన్నతాధికారులు ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీతో జరిపిన చర్చలు ఇచ్చిన కొన్ని నిర్దిష్టమైన హామీలను ఇప్పటికీ అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాము. గత ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలతో పాటు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అములు నేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశాము. సమస్యల పరిష్కారం కోసం కోరి వద్ద జరిగిన ధర్నాల సందర్భంగా రాష్ట్ర ఉన్నతాధికారులు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇస్తామని, మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలువులు ఇస్తామని, టార్గెట్స్ రద్దు చేస్తామని, ప్రమోషన్స్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. ఇతర సమస్యల పైన ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలియజేశారు.అయినా పై సమస్యలు వేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయలేదు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల వాటి నుండి నేటి వరకు ఆశా వర్కర్లు ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశారు. నిరంతరం అనేక ఆందోళనా - పోరాటాలు: నిర్వహిస్తున్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశా వర్కర్లు గురవుతున్నారు. తెలిపారు

# ఎరువులకోసం రైతులగోస



ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు25//హత్నూర మండలం లో ఎరువులకోసం రైతులు నానా గోసపడుతున్నారు.సోమవారం ఎరువుల దుకాణం వద్ద గుమిగూడి ఎరువులకోసం రైతులు ఒకరి నొకరు తోసు కోవడం తో ఘర్షణ వాతావరణం ఏర్పడింది.సమాచారం తెలుసుకున్న ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి అక్కడికి చేరుకుని గుమిగూడి ఉన్న రైతులను సముదాయించి వారిని క్యూలో నిల పెట్టారు.కాగా గత వారం రోజులుగా దుకాణాల చుట్టు తిరిగిన ఒక్క యూరియా బస్తా కూడా దొరకలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసిన సమయానికి యూరియా దొరకడం లేదని,నానా గోస పడుతున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే యూరియా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఆగస్టు27న జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో డా.మనోహర్- డా. సుజాతలకు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం శ్రీనగర్ కాలనీ ఆర్సీఎం చర్చ్ ప్రాంగణంలో మధ్యాహ్నం మూడు గంటలకు డాక్టర్ మనోహర్-డా. సుజాత ల దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. డాక్టర్ మనోహర్ 1990లో సుజాత- మనోహర్ నర్సింగ్ హెూమ్ స్థాపించి 35 సంవత్సరాల పాటు హుజూర్నగర్ నియోజకవర్గ ప్రజలకు సేవలందించి డాక్టర్ గా ఎన్నో క్రిటికల్ కేసులను ఛేదించి విశిష్ట సేవలు అందించి ప్రజల మన్నన లను పొందారని ఆయన సేవలను గుర్తించి జాషువా సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆయనను సన్మానించడం జరుగుతుందని జాషువా సాహిత్య వేదిక కమిటీ బయ్యారపు రవీంద్ర, మీసాల రాంబాబు కొల్లోజు నాగేంద్ర చారి, కొత్తపల్లి మధుసూదన్, భీమ పంగు వెంకటేశ్వర్లు, వేల్పుల మోష, కర్నే శ్రీను, తురక అంజయ్య తదితరులు తెలిపారు.



# ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి...

ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి కి పూలమాలలు వేసి నివాళులర్పించారు మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక) ఆగస్టు 25నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న అణిచివేతలను ఎదిరించిన సాహసి రాజకీయ సాంఘిక సాంస్కృతిక పరంగా స్వేచ్ఛారహిత, చైతన్య రహితంగా ఉన్న సమాజాన్ని మేల్కొల్పిన గొప్ప సంఘసంస్కర్త సురవరం ప్రతాప రెడ్డి అని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు సంఘసంస్కర్తగా, కవిగా, చిత్రకారుడుగా, రచయితగా, వ్యాసకర్తగా, పత్రికా సంపాదకుడిగా, పరిశోధకుడిగా, ఇలా తాను చేపట్టిన ప్రతి రంగంలోనూ తెలంగాణ ప్రజల బాధలను కళ్ళకు కట్టినట్లు వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ నిజాం పాలకుల దాష్టికాలపై ముప్పుట దాడి చేసిన గొప్ప ప్రజ్ఞశీలి సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణలో కవులే లేరనే నిందావ్యాఖ్యలను సవాలుగా తీసుకొని 354 కవులతో కూడిన "గోల్కొండ కవుల సంచిక" గ్రంథాన్ని కవుల జీవిత విశేషాలతో సహా ప్రచురించి గ్రంథరూపంలోనే సమాధానమిచ్చిన వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి ఇలాంటి మహోన్నతమైన వ్యక్తికి నేటి తెలంగాణ రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో గొప్ప గౌరవం దక్కిందనీ ... పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి నామకరణం చేయడం ఎంతో గొప్ప విషయమని అని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, బంజారా గిరిజన విద్యార్థి సమైక రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంబటి రమేష్, క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ నందిపేట తిరుపతయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం 26 ఆగస్ట్ 2025



# కార్పొరేటర్ సొంత నిధులతో మరమ్మత్తు పనులు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువ కిషోర్ రామచంద్రపురం ఆగస్టు 25, రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ 4,5,6 బ్లాక్ లో బోర్వెల్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి అని స్థానికుల వినతమేరకు ఈరోజు స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ బస్తీ వాసులతో పర్యటించి తనసొంత నిధులతో బోర్వెల్ రిపేర్ చేయిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది.అలాగే బస్తీ లో ఉన్న మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పడంతో వెంటనే సంబంధిత జలమండలి అధికారులతో ఫోన్ కాల్ లో మాట్లాడి మునుపటికంటే ఎక్కువ సేపు నీరు సరఫరా చేయాలని సూచించారు.అలాగే పలువురికి రేషన్ కార్డ్,పెన్షన్ లు,డబల్ బెడ్ రూమ్ లో లేవు అని తెలుపడంతో సంబంధిత జిహెచ్ఎంసి కార్యాలయంలో,మీ సేవ లో దరఖాస్తు చేసుకోండి అని చెప్పారు.వారితో ఎస్ఎస్ కేశవులు,సిఎం మల్లేష్,బుల్ల అశోక్,బేగరి బాలరాజు,పుర్ర శ్రీను,ఎర్రహన్మంతు,కృష్ణ,శ్రీకాంత్,మల్లికార్జున్,రమేష్,ప్రవీణ్,చంద్రకళ తదితరులు.

# సులభ పద్ధతిలో పింఛన్ల పంపిణీకి చర్యలు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంచేయూత ఫించన్లను సులభ పద్ధతిలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గ్రామీణ ప్రాంతాల్లో చేయూత పెన్షన్లు పంపిణీ చేసే పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు ఎఫ్.ఆర్.ఎస్ మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మాట్లాడుతూ, ఆరోగ్యం క్షీణించి మంచాన పడ్డ చేయూత పథకం లబ్ధిదారులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా ముఖ గుర్తింపు పద్ధతి ఆధారముగా (ఎఫ్.ఆర్.ఎస్) పోస్టల్ పెన్షన్లు సులభముగా పంపిణీ చేయుటకు 22 మంది పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లకు మొబైల్స్, బయోమెట్రిక్ యంత్రాలను (మంత్ర డివైజ్) అందిస్తున్నామని అన్నారు.జిల్లాలోని నాలుగు మండలాలలో (మంథని, జూలపల్లి, రామగిరి మరియు సుల్తానాబాద్) 44 గ్రామాలలో గల 6921 మంది పింఛను దారులకు సులభముగా పింఛన్లు పంపిణి చేయుటకు ఈ యంత్రాలను ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని , అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కోతులు కుక్కల దాడుల నుంచి తమను కాపాడాలని

# స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ ఇండియన్ ప్రిన్సెస్‌స్కూల్‌విద్యార్థుల ప్రచారర్యాలీ

నల్లగొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:25సమాచార హక్కు మానవహక్కు లా సమితి ఆధ్వర్యంలో నల్లగొండ కలెక్టర్ ఆదేశానుసారం అవగాహన కార్యక్రమంనాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ మరియు స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు సమాచార హక్కు మానవ హక్కు లా సమితి ఆధ్వర్యంలో తమను కోతులు కుక్కల దాడుల నుంచి రక్షించాలంటూ హిల్ కాలనీ మెయిన్ బజార్ నుంచి ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసు



మరియు నందికొండ మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించి నందికొండ మున్సిపల్ కమిషనర్ ఆఫీస్ లో సెక్షన్ ఆఫీసర్ అనిత కు మరియు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సంగీత కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు మాట్లాడుతూ తాము స్కూలుకు వెళ్లి వచ్చే సమయాలలో కోతులు మరియు వీధి కుక్కలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, తమ లంచ్ బాక్స్ లను ఎత్తుకెళ్తున్నాయని, కోతుల దాడిలో తమతోటి విద్యార్థులు సైతం గాయాల పాలైన సంఘటనలు చాలా ఉన్నాయని స్టడీ అవర్స్ సమయంలో కూడా కోతుల భయంతో తాము చదువు మీద శ్రద్ధ వహించలేకపోతున్నామని తెలిపారు, తల్లిదండ్రులు తమ వెంట ఉంటే గాని స్కూలుకి వెళ్లలేని పరిస్థితి ఉందని, వీరి కుక్కలను కోతులను సురక్షిత ప్రాంతాలకు తరలించి తమకు భద్రత కల్పించాలని, ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, సమాచార హక్కు మానవ హక్కు లా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కన్నె కంటి క్రాంతి కుమార్, శివ శంకరాచారి, నజీర్ పాషా, విజయ్, ఛత్రు నాయక్, దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గోరంట్ల శివరాం ప్రసాద్, జి బద్రి, ఏ శ్రీనివాస్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# విద్య నేర్పిన బడికి పూర్వ విద్యార్థుల విరాళం.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:25:: మద్దూరు న్యూస్::పూర్వ విద్యార్థులు చదువుకున్నటువంటి పాఠశాలను మర్చిపోకుండా, ప్రస్తుతం చదువుతున్నటువంటి విద్యార్థులకు ఏదైనా మంచి చేయాలనే సంకల్పంతో, విద్యాబుద్ధులు నేర్పిన బడి అభివృద్ధి కోసం, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలోని, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నటువంటి 1979..80 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు, సోమవారం నాడు పాఠశాల అభివృద్ధి కోసం 25,000 రూపాయలను, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సర్వర్ మోహియుద్దీన్ కి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విరాళం అందజేసినటువంటి పూర్వ విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, ఎసిపి తుమ్మల నారాయణ, విద్యుత్ శాఖ అధికారి నల్లసాని వెంకట బాల గోపాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణ సాయి ఎనక్లేవ్ అభివృద్ధికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి

శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 25 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎన్క్లేవ్ కాలనీ వాసులు పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని కృష్ణ సాయి ఎన్క్లేవ్ కాలనీవాసులు పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులకు తమను కలవడం జరిగినది. అని, కృష్ణ సాయి ఎనక్లేవ్ కాలనీలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా వెళ్లి పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో తలెత్తిన డ్రైనేజీ మంచినీటి కొరత, సమస్యలను విడతల వారిగా త్వరలోనే పరిష్కరిస్తామని, డ్రైనేజీ, మంజీర మంచినీటి వసతులను మెరుగుపరుస్తామని, మియాపూర్ డివిజన్లో ప్రతి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, శ్రీకాంత్ తెలిపారు, ముఖ్యంగా మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, కె.కృష్ణ చారి, సాయి బాబు, వీరేందర్, బివిఎన్ ప్రసాద్, వెంకట్ రెడ్డి, శ్రీధర్, సురేందర్‌నాథ్, గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అశ్రు నివాళులు

చింత బక్కయ్య మరణం గంగారం మండల కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు మంత్రి సీతక్క గారు గంగారం మండల మాజీ మండల అధ్యక్షునిగా గ్రామ పార్టీ అధ్యక్షునిగా గంగారం మండల గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చింత సారక్క గారి ధర్మ పత్నిగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి అందించి పార్టీలో చెరగని ముద్ర వేసుకున్న చింత బక్కయ్య మరణం పార్టీకి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ %d% గ్రామీణ అభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గారు తన బాధను వ్యక్తపరిచారు. తన కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని మంత్రి సీతక్క గారు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు...




# ఈస్ట్ జోన్ డిసిపి శ్రీ బాలస్వామి నీ మర్యాదపూర్వకంగా కలిసిన చంటి శీను బృందం

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి హైదరాబాద్, ఈస్ట్ జోన్ ఆఫ్ హైదరాబాద్ డిసిపి వి బాలస్వామి ఐపీఎస్ ను తన క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి చంటి శ్రీను ఆధ్వర్యంలో శాలువతో సత్కరించడం జరిగినది .ఇంకా ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ నేతకాని వెంకటేష్ , ఉప్పల దయాకర్ లు తన క్యాంప్ ఆఫీస్ లోమర్యాదపూర్వకంగా కలవడం జరిగినది



# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించాలి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ (ప్రజాగొంతుక) : మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. వినాయకచవితిని పురస్కరించుకుని సోమవారం వివేకానంద నగర్ లోని తన కార్యలయంలో మట్టి వినాయకుల ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవడాన్ని ఒక బాధ్యతగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎండి ఇబ్రహీం, పురెందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జోగిపేట భాస్కర్, అష్రాఫ్, లక్ష్మణ్ రావు,ఆనంద్, శోభన్, అశోక్ రెడ్డి మరియు కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.




# ఉచితంగామట్టివినాయకు ని విగ్రహాల పంపిణీ.

వివేకానంద యూత్ అధ్యక్షులుబుజ్జియాదవ్ ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. జోగులాంబగద్వాలజిల్లాఅలంపూరుపురపాలకపట్టణంలోనిశ్రీవివేకానందయూత్ఆధ్వర్యంలో అల్లంపూర్ మండల మాజీ అధ్యక్షులు ఏజీ జితేందర్,గౌడ్,వారిఆర్థిక సహకారంతో ఆగస్టు 26.2025మంగళవారంశ్రీశ్రీశ్రీజోగులాంబబాలబ్రహ్మేశ్వరస్వామివారిఆలయసమీపంలోనికే ంద్ర పురావస్తుశాఖమ్యూజియంలోసాయంత్రం5.00 గంటలకుఉచితంగామట్టి వినాయకునివిగ్రహాల పంపిణీకార్యక్రమంనిర్వహిస్తున్నామనిశ్రీవివేకానందయూత్ అధ్యక్షులు బుజ్జియాదవ్,మీడియాకు తెలిపారు. కావున విఘ్నేశ్వరునిభక్తులంద రూ మట్టి వినాయక విగ్రహాలను తీసుకెళ్లి పూజలుచేయవలసిందిగాభక్తులకుతెలియజేశారు.



# కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కోలనూర్ గ్రామంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మింగాని మనోహర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,, మనోహర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్య చర్లపల్లి సురేష్ గౌడ్, నాయకులు బినవేణి పరశురాములు, అంజన్ రెడ్డి, గడ్డం అజయ్,దర్మాల రవి, వినయ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం, విదేశీ వస్తువులను బహిష్కరిద్దాం




– స్వదేశీ జాగరణ మంచ్ మహిళా రాష్ట్ర కో– కన్వీనర్,స్వప్న బల్ల మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి స్వదేశీ ఉత్పత్తుల వినియోగం కూడా దేశసేవలో ఒక భాగమని "స్వదేశీ జాగరణ మంచ్" ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువులను వినియోగించాలని కోరుతూ బోడుప్పల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ మంచ్ స్టేట్ కో–కన్వీనర్ సిద్ధుల అశోక్,స్వదేశీ జాగరణ మంచ్ మహిళా రాష్ట్ర కో– కన్వీనర్ స్వప్న బల్ల మాట్లాడుతూ. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపును స్వదేశీ మంచ్ స్వాగతిస్తుందని తెలిపారు. 1991లో స్వదేశీ జాగరణ మంచ్ స్థాపించినప్పటి నుండి స్వదేశీ భావజాలాన్ని ప్రజల్లో నాటుతూ, ఆచరణలోకి తీసుకురావడానికి నిరంతర కృషి చేస్తుందని స్వదేశీ,స్వావలంబనలపై ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ ద్వారానే భారతదేశం శాశ్వత అభివృద్ధి సాధించగలదని,స్వదేశీ జాగరణ మంచ్ యొక్క సంపూర్ణ విశ్వాసం అన్నారు.ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ అనిశ్చితులు పెరుగుతున్న ఈ సమయంలో వ్యాపార మార్గాలు,చెల్లింపు విధానాలు,కరెన్సీలు ఆయుధాలుగా మారుతున్నాయి. అమెరికా,పాశ్చాత్య దేశాలు రక్షణాత్మక విధానాలు అవలంబిస్తూ అధిక పన్నులు, అన్యాయపూర్వక అడ్డంకులతో ప్రపంచ ఎగుమతులను అడ్డుకుంటున్నాయి. మరోవైపు చైనా వంటి దేశాలు అధిక ఉత్పత్తి సామర్థ్యాన్ని ఉపయోగించి అతి తక్కువ ధరలో,నాసిరకం వస్తువులను డంప్ చేస్తూ,మన తయారీ రంగాన్ని బలహీనపరుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో స్వదేశీ ఆచరణ మన జాతీయ ప్రయోజనాలను కాపాడే ప్రధాన ఆయుధం,విదేశీ వస్తువుల వినియోగాన్ని తగ్గించడం ముఖ్యంగా చైనా,టర్కీ వంటి శత్రుత్వ దేశాల వస్తువులు,సేవలను బహిష్కరించడం,విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదువుకు బదులుగా భారత విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం,స్థానిక ఉత్పత్తులు ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరం. ఇవి దేశ ఆర్థిక శక్తిని పెంచి,స్థానిక ఉపాధి, వికేంద్రీకృత అభివృద్ధిని ప్రోత్సహిస్తాయి. జూన్ 12, 2025న, వ్యాపార, పరిశ్రమ, సామాజిక సంస్థల సహకారంతో ప్రారంభించిన 'స్వదేశీ సురక్షా ఔర్ స్వావలంబన్ అభియాన్' ద్వారా స్వదేశీ ఉద్యమానికి దేశవ్యాప్తంగా కొత్త ఊపు వచ్చింది. చైనా తో మన వాణిజ్య లోటు 99.2 బిలియన్ డాలర్లకు చేరుకోవడం ఆందోళనకరం.మన సైనికులు సరిహద్దులో కాపలా కాస్తున్నప్పుడు, మనం శత్రువుల ఖజానాను నింపడం సరైందా అని ఆలోచించాలి ?అమెజాన్,వాల్మార్ట్ (ఫ్లిప్కార్ట్) వంటి పాశ్చాత్య ఈ–కామర్స్ దిగ్గజాలు 21వ శతాబ్దపు ఈస్ట్ ఇండియా కంపెనీలుగా మారాయి. ఇవి చిన్న వ్యాపారులను కిందికి నెడుతూ తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయి. ఈ–కామర్స్ మోనోపోలీలపై నియంత్రణ పీడన ధరలు, ప్రిఫర్డ్ సెల్లర్స్ విధానం,స్వంత బ్రాండ్ ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేయడం అవసరం.ప్రతి భారతీయుడు 'స్వదేశీ సురక్షా ఔర్ స్వావలంబన్ అభియాన్' లో భాగమై,స్వదేశీ ఆచరణతో భారతాన్ని మళ్లీ మహోన్నత దేశంగా తీర్చిదిద్దే కర్తవ్యాన్ని స్వీకరించాలన్నారు. ఈ ర్యాలీలో సుమారు 500 పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి




శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 25 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని కార్పొరేటర్ కార్యాలయం వద్ద వినాయక చవితి పండుగను పురస్కరించుకుని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2000 మట్టి గణపతి ప్రతిమల పంపిణి కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రతిమలను కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడం మానవ ధర్మం, పర్యావరణ పరిరక్షణకు గాను ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని అని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్తో తయారు చేసిన వినాయక ప్రతిమలను వాడవద్దని సూచించారు. రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని అన్ని పేర్కొన్నారు. మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించుకుంటే కులవృత్తిపై ఆధారపడిన కుమ్మరులకు ఉపాధి లభిస్తుందన్నారు. మట్టితో తయారు చేసిన వినాయకులతో పర్యావరణానికి ఎంతో మేలని, ప్రజలందరూ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా కెమికల్స్ లేని మట్టి వినాయకులను ప్రతిష్ఠించి, పూజించాలని సూచించారు. అందరి భాగస్వామ్యంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. కాలుష్యాన్ని నిర్మూలించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చు అన్నారు. ప్రకృతి వనరులను భావితరాల కోసం పరిరక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. భగవంతుడు సృష్టించిన సృష్టి ని మనం కలుషితం చేయకుండా మట్టి విగ్రహాల ప్రతిష్ట చేపట్టాలని యువతను, భక్తులను కోరారు. వినాయక చవితి సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఉత్సవాలు ప్రశాంతంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ పని ముట్లకు రైతులు ధరఖాస్తు చేసుకోవాలి.జిల్లా కలెక్టర్.

కామారెడ్డి. ప్రజాగొంతుక. ప్రతినిధి కరుణాకర్ సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ సామము –2025 లో భాగంగా కామారెడ్డి జిల్లాకు బ్యాటరీ ఫుట్ మాన్యువల్లి ఆపరేటెడ్ 4041 పవర్ స్ప్రేయర్ పవర్ ఆపరేటెడ్ స్ప్రేయర్ లు 606, రోటవేటర్ 260, సీడ్ కం ఫెర్టిలైజర్ డ్రిల్ 64, డిస్క్ హారో కల్టివేటర్ ఎంబి ప్లాప్ కేజీ వీల్స్ అండ్ రోటోపడ్లర్ 286, బండ్ ఫార్మర్ 15 మంజూరూ అయినట్లు తెలిపారు. చిన్న సన్న కారు రైతులు మహిళలు ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ చొప్పున ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ చొప్పున వీటిని మంజూరు చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి వెల్లడించారు, ఆసక్తి ఉన్న రైతులు అప్లికేషన్ ఫామ్ తో పాటు రెండు ఫోటోలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ స్థానిక రైతు వేదికల్లో గాని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో గాని సెప్టెంబర్ 6లోపు అప్లై చేసుకోవాలని సూచించారు



# కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్న భూదేవి హిల్స్ డి-2 అధ్యక్షులు

జగద్గిరిగుట్ట ఆగస్టు 25 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ లో ఎంతో బాధ్యతాయుతంగా కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పనితీరు పట్ల భూదేవి హిల్స్ డి–2 బ్లాక్ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. కాలనిలో సిసి రోడ్డుకు మంజూరు చేయించి, సోమవారం రోడ్డు నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించిన తమ నాయకుడు శ్రీకాంత్ రెడ్డిని కాలనీవాసులు శాలువాతో సన్మానించారు.సుధీర్ఘ కాలంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా తమ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, నాయకులు పనిచేయడం అభినదనీయం అని పలువురు కాలనీవాసులు పేర్కొన్నారు.శ్రీకాంత్ రెడ్డికి తమ సహకారం ఎల్లప్పుడూ వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ కో%–%కన్వీనర్ కావలి చెన్నయ్య, తిరుమల్ రెడ్డి, శ్రీను నాయక్, , డాక్టర్ అంజన్న గౌడ్, రాము, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవ నిర్వాహకులకు సూచనలు



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 25 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో రెడ్డి సంఘ భవనంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిఐ రామ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూగణపతి మండప నిర్వాహకులుఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.మండపం ఏర్పాటు కోసం అనుమతి తప్పనిసరిగా ఉండాలి, ఆన్లైన్లో అన్ని వివరాలు ఇవ్వలి.కరెంట్ కనెక్షన్ కోసం డి డి తప్పనిసరి గా ఉండాలి, విద్యుత్ అధికారుల పర్మిషన్ తీసుకోవాలిడి జె లకు అస్సలు అనుమతి లేదు.అనుమతులకు విరుద్ధంగా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి యాస్ ఐ ఎం.కృష్ణసాగర్ రెడ్డి. కానిస్టేబుల్ వేణు.హెడ్ కానిస్టేబుల్ వేంకటేష్. తిరుపతి.రవి మండల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గ్రూపు రాజకీయాలకు తావు లేకుండాపార్టీ ప్రతిష్టకు కృషి







స్థానిక సంస్థలలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి.. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, ఎమ్మెల్సీ తానిపర్తి భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాల్సిందిగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు తావు లేదని స్పష్టం చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, కుల సంఘాల నాయకులు మరియు పలువురు బీజేపీ%–%బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కొత్తగా చేరిన నేతలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అప్పులను తీర్చుకుంటూనే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్తోంది. బీఆర్ఎస్, బీజేపీ మాటలతో ప్రజలను మభ్యపెట్టినా ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే ఖాయం అన్నారు. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ,, తాను రాహుల్ గాంధీ టీమ్లో పనిచేసి కాంగ్రెస్ ప్రతిష్ట కోసం కృషి చేశాను. ఇప్పుడు పెద్దపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యేతో కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామి అవుతాను. గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం" అని అన్నారు.పార్టీలో చేరిన ముఖ్య నేతలుసుల్తానాబాద్ మండలం:పడాల అజయ్ గౌడ్ (మాజీ సర్పంచ్ %డ% మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు), కాల్వల నారాయణ, ఎరుకొండ మొండయ్య, జూపల్లి రాజేశ్వర రావు, ఎర్రం బుచ్చి రెడ్డి, తోడేటి బాలాజీ, తాడిశెట్టి సదానందం, మాచర్ల శంకర్ గౌడ్ మరియు పలువురు.ఎలిగేడు మండలం వొద్ది ప్రసాద్ రావు (లోకాపేట మాజీ సర్పంచ్), కొక్కిరాల మహేశ్వర్ రావు (కెడీసీసీ మాజీ డైరెక్టర్), గోపూ విజయ భాస్కర్ రెడ్డి (సింగిల్ విండో చైర్మన్), తానిపత్రి సుధాకర్ రావు, మాడ కొండల్ రెడ్డి, పెద్దోళ్ల ఐలయ్య, వేణుమాధవ రావు, కే.సుధాకర్ రెడ్డి, ఎ. కమలమ్మ (మాజీ జెడ్పీటీసీ), జి. మహేందర్, కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి, ఏలేటి రాజేశ్వర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నారగోండ రాములు, యాదగిరి వెంకట రావు, మహిపాల్, జిక్కయ్య, ఎండీ కలీల్, ముత్యాల మల్లేశం, అడ్డకుంట రవికిరణ్, సంజీవ్ రెడ్డి తదితరులు.మొత్తం సుమారు 300 మంది నాయకులు, వివిధ కుల సంఘాల ప్రముఖులు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, సామ రాజేశ్వర్ రెడ్డి, గజవేన సదయ్య, సురేష్ గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, డి.దామోదర్ రావు, పన్నాల రాములు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన ఎం.కవిత తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గడ్డం పుష్పలత గ్రామ శివారు లోని 59వ సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి తన కబ్జాలో ఉందని, తనకు పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం 26 ఆగస్ట్ 2025

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల  జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో జి జి ఆర్ ఫంక్షన్ హాల్ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఐఎంఏ, రెనె హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిరంజీవి,



సీనియర్ డాక్టర్ అనూప్ రావు, ఐఎంఏ అధ్యక్షులు రేగొండ రాజేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు మూడువందల మంది కు ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అలాగే ఈ వర్షాకాలంలో ఎక్కువ శాతం దోమ కాటుకు గురై డెంగ్యూ జ్వరాలతో పాటు టైఫాయిడ్, మలేరియా, ఇతర సమస్యలతో ఎక్కువమంది బాధపడుతున్న సమయంలో ఇలాంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి ప్రజలను మేలు చేస్తున్న ప్రెస్ క్లబ్, ఐఎంఏ, రెన్ హాస్పిటల్ వారందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, తిరుమల గంగాధర్,సంగ లింగం, ఆడెపు మధు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్, షికారి రామకృష్ణ, సలీం ఫారూఖి, ఇలియాస్ ఖాన్, చౌలా నవీన్, సమల్ల శ్రీనివాస్ , మోబిన్, సాజిద్ అలీ, రాజేందర్, మిట్టపల్లి రమణ, వంగ ప్రభాకర్ , వెంకటేశ్వర్లు, రాజు,ముసవీర్, చిరంజీవి, మహమ్మద్ అలీ,గజం శంకర్, సతీష్, గంగాధర్, రాకేష్, సాయి , అశోక్, లక్ష్మణ్,శ్రీనివాస్, రాజారమేష్, పరంధాం ,సంతోష్, బలిజా సంతోష్,విజయ్, జిల్లా శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు మోదీ " కానుక "



ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలంలో తక్కలపల్లి గ్రామంలో సోమవారం విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన మల్యాల మండల విద్యాధికారి జయసింహ. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు. మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే సరస్వతీ పుత్రులందరికి సైకిళ్లు అందిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే సరస్వతీ పుత్రులందరికీ , విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ కార్యక్రమం లో భాగంగానే మల్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను సోమవారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు తెలిపారు. మల్యాల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సోమవారం రోజున సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి. ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా వివిధ సంస్థల నుండి సేకరించిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్సార్) నిధులతో ఈ సైకిళ్లను కొనుగోలు చేసి పేద విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 వేల సైకిలను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విద్యార్థినీ విద్యార్థులకు అందజేసే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మొత్తం 20 వేల సైకిళ్లను దశలవారీగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని , ఆ పిల్లలు తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.విద్యార్థుల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయసింహ గారు. ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ కరీం గారు. మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. సంఘని రవి. కందుల వినోద్. కొక్కెర మల్లేశం యాదవ్. లక్ష్మారెడ్డి. మారుతి. మల్లికార్జున్. చందు. కటకం హర్షవర్ధన్. హరీష్. భూసారపు మౌనిక్. కొక్కెర మహేష్. చిర్ర రాజశేఖర్. గడ్డం చిన్న మల్లేశం. రమణ. స్కూలు విద్యార్థులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ లకి రావాల్సిన కమిషన్ వెంటనే చెల్లించాలి

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 25 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ రాష్ట్ర రేషన్ కార్డు డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు కమిషన్ రానున్నది అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నాము డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయగలరుపై విషయాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర 17. 200 మంది రేషన్ డీలర్లు కలరు ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారి బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఆ తర్వాత 2025 జూన్ జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యము ప్రజలకు ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేయడం జరిగింది ప్రభుత్వం గత ఆరు నెలలుగా రేషన్ కార్డు డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదు. ఏ నెల కమిషన్ ఆన్లైన్లోనే డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్లమైన మేము ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అప్పుల పాలవుతున్నాము.కావున మా యందు దయ తలంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రేషన్ కార్డు డీలర్లకు ఇచ్చే కమిషన్ వేరువేరుగా కాకుండా పాత పద్ధతిలోనే రాష్ట్ర ప్రభుత్వ కలిసి హాలో డీలర్లకు కమిషన్ ఒకేసారి వారి వారి ఖాతాల్లో జమ చేయవలసిందిగా మా యొక్క మనవి. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు నర్సాపురం రవీందర్, కార్యదర్శి విజయ్, రేషన్ డీలర్ బుర్ర ఆంజనేయులు, పెద్ది సాంబయ్య, మల్లారెడ్డి, గంగయ్య, రమేష్, గంగాధర్, గజంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

షాద్‌నగర్, ఆగస్టు 25 (ప్రజా గొంతుక) లింగంధన గ్రామంలో విషాదంకేశంపేట మండల పరిధిలోని లింగంధన గ్రామానికి చెందిన నాగిళ్ల మైసయ్య సతీమణి నాగిళ్ల కిష్టమ్మ (60) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం (24-08-2025) సాయంత్రం 4 గంటల సమయంలో కన్నుమూశారు.సహాయహస్తం అందించిన నేతలుమృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన షాద్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. లింగంధన మాజీ ఉపసర్పంచ్ గుబ్బ సుదర్శన్ గుప్తా రూ.2,000 సహాయం అందజేశారు.కుటుంబానికి అండగా గ్రామస్థులుఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగిళ్ల చిన్న రామస్వామి, లక్ష్మీనరసింహారెడ్డి, కానుగుల భాస్కర్, నాగిళ్ల కృష్ణయ్య, నాగిళ్ల జంగయ్య, నెల్లికంటి ఇస్తారి, కానుగుల శ్రీనివాస్, నాగిళ్ల బాలస్వామి, నాగిళ్ల ప్రభాకర్, నాగిళ్ల మణికంఠ, నాగిళ్ల అజయ్, నాగిళ్ల రామకృష్ణ, నాగిళ్ల భరత్ తదితరులు పాల్గొని మృతురాలి కుటుంబానికి ధైర్యం చెప్పారు.



# యూరియా కొరత తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో రైతులకు యూరియా బస్తాల కొరత తీవ్రంగా ఉన్నందున వాన కాలం పంటకు సరిపడా యూరియ వ్యవసాయ సహకార సొసైటీల ఎలాంటి ఆంక్షాలు లేకుండా అందుబాటులో వుంచాలని రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి మండల కేంద్రంలోని శివాని విగ్రహం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. తర్వాత రైతులలో కలిసి ర్యాలిగా వెళ్లి మండల వ్యవసాయ అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రైతులకు యూరియా బస్తాలను ప్రవేట్ డీలర్లు ఎక్కువ రేటుకు అమ్మతూ అదనంగా గంట ముందులను వివిధ రకాల నాసిరకపు మందులను తీసుకోవాలని ఒత్తిడి చేస్తూ రైతులకు అధిక భారం పడుతుందని, కావున దీన్ని నివారించి వెంటనే రైతులకు యూరియ అందుబాటులోకి తెలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.ఆర్.యస్ పార్టీ మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్ , ఎలిగేటి అనిల్ కుమార్, మండల కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ , మైనార్టి అధ్యక్షులు, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయి కుమార్, శ్రీరాముల సత్యనారాయణ నాయకులు సంతోష్ రావు , ఎలుగందుల లింగం గౌడ్ ,ప్రశాంత్ రావు, సుతారి తిరుపతిరెడ్డి, సత్యం గౌడ్, జాన గంగాధర్, చిలుక శ్రీను , రమాపతి రావుభానవత్ వెంకటేష్ ,భూక్య లక్ష్మి,ముద్దం నారాయణ, నర్సయ్య,దారవత్ శ్రీను,రాజేశం,అలుపట్ల లక్ష్మణ్ ,జలపతి రెడ్డి, ఆకుల నరేష్, సంజీవ రెడ్డి, దువ్వక సురేష్, కాయితి సంజీవ్, వినోద్, నరేష్, చిన్నా, గంగారెడ్డి,ఆశాలు, గంగమల్లు, మోహన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# యూరియా అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టుల్లో సిబ్బంది తనిఖీలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం గుంపుల చెక్ పోస్ట్ వద్ద వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెట్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. రైతులకు కేటాయించిన యూరియాను ఇతర జిల్లాలకు అక్రమంగా తరలిపోకుండా అడ్డుకోవడమే లక్ష్యంగా చెక్ పోస్టు ఏర్పాటు చేయబడిందని అధికారులు తెలిపారు. ప్రతి వాహనాన్ని ఆపి ఎరువులు, ధాన్యం మరియు సంబంధిత పత్రాలను పరిశీలించారు. అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్ర రాజు, ఎస్.రాహుల్, రెవెన్యూ అసిస్టెంట్ మల్లయ్య, సహకార సంఘం సిబ్బంది సదయ్య, మార్కెట్ చెక్ పోస్ట్ ఇంచార్జి రాజయ్య పాల్గొన్నారు.




# ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీనిఅమలుచేయాలనిసిఐటియుఆధ్వర్యంలో ధర్నా






జిల్లాకలెక్టర్,కువినతిపత్రంఅందజేసినఅధ్యక్షురాలు పద్మ.ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. ఆశావర్కర్,లకుతెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలనువెంటనేఅమలుచేయాలనితెలంగాణ ఆశావర్కర్స్,యూనియన్(సీఐటీయుఅనుబంధం)జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులపద్మ,సునీతఆధ్వర్యంలోరాష్ట్రకమిటీపిలుపు మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్,కార్యాలయంనుండిర్యాలీనిర్వహించి, కలెక్టర్,కార్యాలయంముందుధర్నానిర్వహించి, జిల్లాకలెక్టర్ సంతోష్ కువినతిపత్రంఅందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలహామీలతో పాటు,ఆశా వర్కర్స్ చేసినపోరాటాలఫలితంగా ఆశాలకు రూ18000 ఫిక్స్,డువేతనంఇస్తామని,ఆశాలఇతరసమస్యలుపరిష్కరిస్తామనిహామీఇచ్చిందనివారుఅన్నారు.ప్రభుత్వంఇచ్చిన హామీలను అమలు చేయక పోగా,అదనపు పనిభారాలానుమోపుతున్నారనివారువిమర్శించారు. ఆశాలకు యూనిఫామ్స్ ఇవ్వకుండా,పండుగ సెలవులుఇవ్వకుండా,నెలముగింపులోపువేతనాలుఇవ్వకుండాఇబ్బందులకుగురిచేస్తున్నారని వారువిమర్శించారు.హామీలుఅమలుచేయచేతగాకఆశాలకుపారితోషకాలుతగ్గించేఆలోచనలుచేయడందుర్మార్గమనివారువిమర్శించారు.నిరంతరంఆరోగ్యసేవలు అందిస్తున్న తమకు ప్రమాదబీమా,ఇన్సూరెన్స్ వంటి ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదని, కనీసం చనిపోతే మట్టి ఖర్చులకు కూడా డబ్బులుఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైనఆశాలకుఏఎన్ఎంలుగాపదోన్నతులు ఇవ్వకుండా కొత్తగా నియామకాలు చేయడం ఏమిటనివారు ప్రశ్నించారు.కనీసంపండుగలసందర్భంగాకూడాతమకుటుంబసభ్యులతో కలిసి చేసుకునే అవకాశంకల్పించకుండా,పండగ రోజులలో కూడాడ్యూటీలువేస్తున్నారనివారువిమర్శించారు.యూనిఫామ్ ప్రభుత్వం ఇవ్వకపోతే, స్థానికంగాఉన్నవైద్యాధికారులుమమ్మల్నినివేదించడంఏమిటనివారుప్రశ్నించారు.కావునప్రభుత్వంతక్షణమేగతంలోహామీఇచ్చినవిధంగా ఆశాలకురాష్ట్రప్రభుత్వంరూ18వేలరూపాయలఫిక్స్,డువేతనంఇవ్వాలనిపిఎఫ్,ఈఎస్ఐఉద్యోగభద్రతకల్పించాలని,ట్రైనింగ్,పూర్తిచేసినఆశాలకుడైరెక్ట్,ప్రమోషన్,సౌకర్యంకల్పించాలనిలేదావెయిటేజీ మార్కులువెంటనేనిర్ణయించాలని,రూ50లక్షలఇన్సూరెన్స్ చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, మట్టి ఖర్చులకిందరూ50,000 చెల్లించాలనివారు,డిమాండ్ చేశారు. సమస్యలపరిష్కారానికి ప్రభుత్వంచొరవతీసుకోకపోతేదీర్ఘకాలికఆందోళనలకుసిద్ధమవుతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలోసీఐటీయు జిల్లా కార్యదర్శివివి నరసింహ,జిల్లాఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ ఆశాలుకాంతమ్మ,సరస్వతి,సుజాత, పద్మ, నర్సింగమ్మ,నాగప్రమీల,మాధవిమమత,చెన్నమ్మ,అబేదా,తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# గుంతల మయమైన రోడ్డు కు మరమ్మతులు చేపట్టాలి

## ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం పాదయాత్ర




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సంవత్సరాల తరబడి గుంతల మయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయాలని సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున సిద్దిపేట రోడ్డు గల గొడవటూర్ కమాన్ నుండి జనగామ రోడ్డు పోలీస్ స్టేషన్ వరకు వందలాది మందితో పాదయాత్ర చేయడం జరిగింది. ఈ పాదయాత్రను సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని రోడ్డు యాదాద్రి భువనగిరి జిల్లా సిద్దిపేట జిల్లా జనగామ జిల్లాలను కలుపుతూ ఉన్న రోడ్డు పట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైనది




కాదన్నారు. ఈ రోడ్డు పై నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటూ పెద్ద పెద్ద భారీ వాహనాలు ఈ రోడ్డుపై నడుస్తాయని అట్టి వాహనాలు అనేక సందర్భాలలో బోల్తాపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రోడ్ల విస్తరణ కోసం నిర్మాణం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని కాగితాలకే పరిమితమై చెపుతున్నారు తప్ప ఆచరణలో అమలు కావడం లేదన్నారు ఎందుకు నిదర్శనమే అధ్వానమైన బచ్చన్నపేట నేషనల్ హైవే బీటి రోడ్డు అన్నారు. ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతులు పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ బచ్చన్నపేట మీదుగా అనేకమంది ప్రజాప్రతినిధులు ఎంపీలు ఎమ్మెల్యేలు జిల్లా అధికారులు కూడా గుంతలమాయమైన రోడ్డు నుండి ప్రయాణిస్తున్నారని వర్షాకాలం ప్రారంభమైనందున వర్షం ద్వారా ఏర్పడిన గుంతలలో వర్షపు నీరు చేరి గుంతల లోతు తెలియక అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే ధ్వంసమైన నేషనల్ హైవే రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని వారం రోజులలో గుంతల మయమైన రోడ్డును మరమ్మతులు చేసి ఇట్టి సమస్యను పరిష్కారం చేయకుంటే కలెక్టర్ ఆఫీస్ ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. వారు కోరారు.లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధిస్తామని వారు హెచ్చరించారు. ఈ పాదయాత్ర కోడవటూర్ కమాన్ నుండి తాసిల్దార్ కార్యక్రమం వరకు పాదయాత్ర నిర్వహించి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వినతిపత్రాన్ని తాసిల్దార్ రామానుజ చారికి అందించారు. ఈ పాదయాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి బైరగోని మిన్నలాపురం ఎల్లయ్య బలరాం అన్న బోయిన రాజు పర్వతం నర్సింలు తాడెం రాములు గోలకొండ ఈదమ్మ మన్నె లక్ష్మీ కల్పన ఇంజ ఎల్లయ్య సీనియర్ నాయకులు ఎడబోయిన రవీందర్ రెడ్డి అన్న బోయిన శ్రీనివాస్ రామగళ్ళ అశోక్ బోదాస్ సుధాకర్ కంత్రి ఐలయ్య శాఖ కార్యదర్శిలు బుర్రి సుధాకర్ బడంగల బలరాములు బాలరాజు సమ్మయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బోదాస్ మురళి తదితరులు పాల్గొన్నారు



# విగ్రహా ఏర్పాటుకు 30 వేలు అందజేత....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని బచ్చన్నపేట మండలం, కేశిరెడ్డి పల్లె లో చాకలి ఐలమ్మ,విగ్రహా నిర్మాణం కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇమ్మడి జితేందర్ రెడ్డి తన వంతు సాయంగా 30000 ఇవ్వడం జరిగింది.మామిడాల ప్రభాకర్, లక్ష్మణ్, చెన్నయ్య, దుర్గాప్రసాద్, మహేష్, బిక్షపతి, పరిషయ సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామంలో నగర సంకీర్తన పూర్తి చేసిన శ్రీ రామాంజనేయ భజన మండలి

ప్రజా గొంతుక న్యూస్ / ఆత్మకూర్ ఆగస్టు 25 :హన్మకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ రామాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం చేసే కార్యక్రమంలో భాగంగా పత్తిపాక గ్రామంలో వీధి వీధుల్లో శ్రావణమాసం లో ఉదయం భక్తి గీతాలు మరియు నగర సంకీర్తన కార్యక్రమాలు చేయడం జరిగిందని అదేవిధంగా శ్రావణమాసం పూర్తయిన సందర్భంగా గ్రామంలో ప్రసాద వితరణ ప్రతి ఇంటికి ఇవ్వడం జరిగిందని శ్రీ రామదాసు భజన మండలి హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాందాడి రాజు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాన్యశ్రీ సిద్దేశ్వర స్వామి హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆదేశానుసారం శ్రావణమాసంలో గ్రామంలో వీధి వీధినా భక్తి గీతాలు, నగర సంకీర్తన గ్రామ భజన మండలి తరఫున చేయడం చాలా సంతోషకరమని గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో పాడి పంటలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు భజన మండలి మండల కార్యదర్శి తడక సదానందం, పత్తిపాక భజన మండలి సభ్యులు తుడుం కుమారస్వామి, గజ్జి మహేందర్, తడక రవి, కుసుమ రమేష్,పింగిలి సాంబ రెడ్డి, నాముతభాజి శ్రీధర్, నాలిక శంకర్, వైద్యుల ప్రభాకర్ రెడ్డి, వైద్యుల రామ్ రెడ్డి, మరియు భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలి



నల్లగొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టుబీ25 నల్గొండ జిల్లా ,తిప్పర్తి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ,ఈడిడి రిజిస్టర్ లను పరిశీలించారు. అంతేకాక ఆసుపత్రిలో ప్రదర్శించిన ఈ డి డి బోర్డును పరిశీలిస్తూ ఈడిడి బోర్డు,రిజిస్టర్ లో అందరు గర్భిణీ స్త్రీల ప్రసవ తేదీలు,వారి పూర్తి వివరాలు లేకపోవడంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్టర్లలో పూర్తి వివరాలు అన్నింటిని నమోదు చేయాలని ,ఈ వివరాల వల్ల భవిష్యత్తులో సక్రమ చికిత్స కు ఉపయోగపడుతుందని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినిలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా వారి విద్యా సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు .గతంలో తాను పాఠశాలను సందర్శించినపరికి ఇప్పటికీ పాఠశాల విద్యార్థులు చదువులో ఎంతో మెరుగ్గా ఉన్నారని, ఇలాగే చదువుకోవాలని, బాగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, తహసిల్దార్ రామకృష్ణ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.